ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 17, మే 2025 | 16 పేజీలు



## ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

8వ పేజీలో...

# కర్తవ్యం మరచిన.. ఖాకీ



## "ఖాకీ నీడలో... పేకాట పాపారావులు"

- కథనంతో ముందే హెచ్చరించిన ప్రభాతవార్త...
- కొందరు ఖాకీల తీరు ఆ శాఖకు మాయని మచ్చ
- పేకాట,భూ సెటిల్మెంట్లు,ఇసుక దందాలో కొందరు ముందంజ
- ఏసీబీ దాడులతో ఖాకీలకి అంటిన అవినీతి మరకలు
- 20వేలు లంచం కేసులో ఏసీబీకి పట్టుబడ్డ భద్రాచలం సిఐ బి.రమేష్
- లక్ష లంచం కేసులో ఏసీబీకి పట్టుబడ్డమణుగూరు సిఐ ఎస్.సతీష్ కుమార్
- పేకాటలో దొరికిన అశ్వాపురం కానిస్టేబుల్ పాయం సత్యనారాయణ
- పేకాట పాపారావులతో మరో ఖాకీ మిలాకత్...
- కర్తవ్యం మరచి.. జూదగాళ్లతో చట్టాపట్టాల్...
- గాడి తప్పుతున్న పోలీస్ వ్యవస్థపై ప్రజలలో సన్నగిల్లుతున్న నమ్మకం...
- అక్రమాలకు కొమ్ముకాస్తున్న పోలీస్ ఎవరు...?
- నిఘా వర్గాల సమాచారం పై పోలీస్ అధికారులు దృష్టి సారించలేదా...?
- జిల్లా పోలీస్ బాస్ దిద్దుబాటు చర్యలు చేపట్టేనా...?
- పోలీస్ శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రులు ఆరా..?
- కొందరు ఖాకీల తీరు విమర్శలకు తావు...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

సరిహద్దుల్లో జవానులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ముష్కర్లతో పోరు సలుపుతుంటే... జిల్లాలోని కొందరు ఖాకీలు మాత్రం కాసుల వేటలో పడుతున్నారు.కర్తవ్యం మరిచిన కొందరు ఖాకీల అక్రమ వ్యవహారంపై గడచిన కొన్ని రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖలో జరుగుతున్న అనేక అవకతవకలపై నష్ట నివారణ చర్యలు చేపట్టినట్టు ఎక్కడ కూడా కనపడటం లేదు.అత్యంత విశ్వసనీయతతో,ఖచ్చితత్వంతో కూడిన సమాచార సేకరణకు జిల్లావ్యాప్తంగా కొందరుఖాకీల కన్నింగ్ దందా పై ప్రభాత వాన్తిఘా పెట్టింది.

16లో..



16లో..

# మత్స్య శాఖలో.. అవినీతి చేపలు

- సొసైటీల నుంచి భారీగా వసూలు
- సీజన్ రాకముందే గుట్టు చప్పుడుగా సొసైటీ కమిటీల ఎంపికలు
- పైసలు ఇస్తేనే సొసైటీ సభ్యుల గుర్తింపు
- మత్స్య శాఖలో ఇష్టారాజ్యం

**ఖమ్మం, మే 16, ప్రభాతవార్త :-**

మత్స్యశాఖలో అవినీతి చేపలు వెలుగులోకి వస్తున్నాయి.ఆ శాఖ పనితీరు ఇష్టారాజ్యంగా మూడు పువ్వులు ఆరు కాయలు మాదిరిగా వర్ధిల్లితుంది. మత్స్యశాఖను గాడిలో పెట్టాల్సిన అధికారులే దారి తప్పుతున్నారు. పైసా లేనిదే పని జరగడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలం వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులోకి నీళ్లు భారీగా చేరిన అనంతరం చేప పిల్లలను చెరువులోకి పోసి అవి పెరిగి పెద్దయ్యాక సొసైటీలు ఆయా చేపలను అమ్మకానికి పెట్టి వచ్చిన సొమ్ముతో ఇల్లు గడిపేందుకు ప్రభుత్వం తమ సహకారాన్ని అందిస్తుంది. కానీ సీజన్ రాకముందే ఎండలు కూడా తగ్గక ముందే పాత సొసైటీ సభ్యులకు సమాచారం లేకుండా కొందరు సభ్యులతో మిలాఖత్ అయి గుట్టు చప్పుడుగా నూతన సొసైటీలను మరికొందరు సభ్యులను ఎంపిక చేసుకొనే ప్రక్రియ గుట్టు చప్పుడుగా మొదలైంది. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న చెరువులకు సొసైటీల కమిటీలను ఎంపిక చేసి వారికి చేప పిల్లల పెంపకంపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చి జీవనోపాధి కోసం సర్కార్ తమ ఆర్థిక



8వ పేజీలో...

## పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో సింగరేణి సంస్థ సీఎండీ




## పట్టణంకు స్వాగత తోరణం

- పట్టణ సుందరీకరణ పనుల పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, మే 16 (ప్రభాతవార్త) :*



పట్టణ కేంద్రంలోని హన్మకొండ బైపాస్ రోడ్డు నందు స్వాగత తోరణం ఏర్పాటు పనులను, అలాగే హైదరాబాదు రోడ్డు, పెంబర్తి బైపాస్ లో జంక్షన్ అభివృద్ధి పనులను, అదే విధంగా బతుకమ్మ కుంట సుందరీకరణ పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం సందర్శించి, పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా



ఆయా పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, సంబంధిత వివరాలపై ఆరా తీసి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పనులను మరింత వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వద్దు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెండవ రోజు సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

కాలినడకన తిరుగుతూ భక్తులతో సౌకర్యాల ఏర్పాట్ల పై ఆరా

భక్తులకు ఇబ్బందులు కలగనివ్వద్దు అని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్

*కాళేశ్వరం, మే 16, (ప్రభాతవార్త)*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు, టెంట్ సిటీ, సరస్వతి ఘాట్ వద్ద భక్తులను పుష్కర ఏర్పాట్లు, సౌకర్యాలు, మరుగుదొడ్లు, షవర్స్, ఘాట్స్, చలి వేంద్రంలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాళ్ల జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఖైదీలు తయారు చేసిన హ్యాండ్ మేడ్ వస్తువుల స్టాల్ జైళ్ల శాఖ డిఐజి సౌమ్య మిశ్రాతో కలిసి ప్రారంభించారు. వివిధ స్టాళ్ల పరిశీలించి వ్యాపారాలు గురించి అడిగి తెలుసుకున్నారు. చలి వేంద్రాలలో మంచినీటి సరఫరాను పరిశీలించారు. త్రివేణి సంగమం వద్ద భక్తులకు మంచినీటి సరఫరాకు చలి వేంద్రం ఏర్పాటు చేయాలని తక్షణమే వాకిటాకీ ద్వారా ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ ని ఆదేశించారు. భక్తులతో మంచినీరు అందుతున్నదా? మరుగుదొడ్లు, స్నానాల షవర్స్ ఎలా ఉన్నాయంటూ భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల అభిప్రాయాలను తెలుసుకొని అధికారులకు తగిన సూచనలు చేశారు. త్రివేణి సంగమంలో భక్తులు స్నానాలకు వెళ్ళడానికి వెళ్ళు మార్గంలో పిండ ప్రదానం కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని దాని వల్ల భక్తులు వెళ్ళడానికి ఇబ్బం దులు పడుతున్నారని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మార్గంలో ఎలాంటి పిండ ప్రదానం కార్యక్రమాలు నిర్వహిం చొద్దని సూచించారు. పిండ ప్రదానం కార్యక్రమాలు నిర్వాహ ణకు కేటాయించిన ప్రాంతంలో మాత్రమే పిండ ప్రదానాలు నిర్వహిం చాలని సూచించారు. వ్యర్థాలు గ్రామ పంచాయతి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్స్ లో వేయాలని, త్రివేణి సంగమంలో వేయొద్దని, భక్తులు నది పవిత్రను కాపాడాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ స్టాల్ లో భక్తులతో ఫోటో దిగారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, డిఆర్డిఓ నరేష్, డిటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వెస్ట్‌జోన్ పరిధి పోలీస్‌స్టేషన్లను సందర్శించిన సీపీ సన్‌ప్రీత్‌సింగ్

- సమావేశ ప్రాంగణం ప్రారంభించిన సీపీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ వెస్ట్‌జోన్ పరిధిలోని చిల్పూర్, తరిగొప్పుల, నర్మెట్ట, జనగామ పోలీస్ స్టేషన్లతో పాటు వెస్ట్‌జోన్ డిసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను పోలీస్ కమిషనర్





సందర్శించి ముందుగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్‌పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్‌ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితిగతులను సంబంధిత సెక్టార్ ఎస్‌ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతీస్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాలు కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలన్నారు. అలాగే ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తుపదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని, నేరాల నియంత్రణకై విజబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని సీపీ సన్‌ప్రీత్‌సింగ్ స్టేషన్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్‌పీ చైతన్య నితిన్, ఏసీపీ భీం శర్మ, నర్సయ్య, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగులో ఘనంగా డెంగ్యూ జాతీయ దినోత్సవం

జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు

*ములుగు, మే 16, (ప్రభాతవార్త) :*



జాతీయ డెంగ్యూ దినోత్స వం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంత రం మాట్లాడుతూ, దోమల నివారణ సామాజిక బాధ్యతగా ప్రజలందరూ భావించినప్పుడే, డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చునని తెలిపారు. ప్రజలలో అవగాహనను పెంపొందించి దోమల నివారణకు ముందస్తు చర్యలకు ప్రజలను చైతన్యపరచడమే ఈ ర్యాలీ ఉద్దేశమని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులను సమన్వయ పరుచుకుని గ్రామాలలో పారిశుద్ధ్యము, దో మల లార్వా నివారణ చర్యలైన ఆంటీ లార్వా స్ప్రేలు, నీటినిలువలపై ఆయిల్ బాలు వేయడము ఫాగింగ్ లాంటి చర్యలు చేపట్టాలని సిబ్బందికి తెలిపారు. పర్యవేక్షణ ,పరిసరాల పరిశుభ్రత ,నీటినిలువలపై మూతలు పెట్టాలని దీని ద్వారా దోమలు పుట్టకుండా ఉంటాయని వివరించారు. దోమతెరలు వాడాలని , మస్కిటో కాయిల్స్ ను ఉపయోగించాలని వోడమాస్ క్రీమ్ లను రాసుకోవాలని, సాయంత్రము 5 గంటల నుండే ఇంటి తలుపులు, కిటికీలు మూసివేయాలని పూర్తిగా శరీరాన్ని కప్పి ఉంచే వస్త్రాలను ధరించాలని, దీని ద్వారా దోమలు కుట్టకుండా ఉంటాయని వివరించారు. డెంగ్యూ వ్యాధి టైగర్ మస్కిటో కుట్టినప్పుడు దానిలోని వైరస్ మానవుల శరీరం లోకి ప్రవేశించి రెండు నుండి ఏడు రోజులలో అధిక జ్వరము వస్తుందని, శరీరంపై రాషెస్ ఏర్పడతాయని జాయింట్స్ పెయింట్స్ మరియు కండరాల నొప్పులు ఎక్కువగా ఉంటాయని దీనికి సింటమాటిక్ చికిత్స మాత్రమే ఉంటుందని సిబ్బందికి వివరించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను ముందస్తు ప్రణాళికలను తయారు చేసుకోవాలని ఆదేశించవమని వివరించారు ఈ కార్యక్రమంలో డెమో సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సంపద రావు శకుంతల, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి నరసింహారావు సాంబయ్య మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు హెల్త్ ఎడ్యుకేషన్ అరుణ సూపర్వైజర్ దేవేందర్ ల్యాబ్ టెక్నీషియన్లు ,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్టాళ్లను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

*కాళేశ్వరం, మే 16, (ప్రభాతవార్త)*

సరస్వతి పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్ల పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబుసరస్వతి పుష్కరాల నేపథ్యంలో పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అందుబాటులో ఉండే సదుపాయాలను, సేవలను సమీక్షి ంచేందుకు మంత్రి శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించారు. ఘాట్ల వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లు, భక్తులకు సరఫరా చేసే తాగునీరు, ఆరోగ్య సదుపాయాలు, భద్రత ఏర్పాట్లను సమీక్షి ంచారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుందని అధికారు లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

స్వచ్ఛత, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, శాసన సభ్యులు మక్కన్ సింగ్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, డిఆర్డీఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ క్రషర్‌పై అర్ధరాత్రి దుండగులు దాడి

- పది టిప్పర్లు, ప్రొక్లైన్ అద్దాలు ధ్వంసం
- తమ వ్యసనాలకు పది లక్షలు ఇవ్వాలని లేకపోతే నీ అంతు చూస్తామంటూ దుండగులు బెదిరించినట్టు బాధితుడు ఆరోపణ
- బి.వి.ఆర్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు



ముదిగొండ ప్రభాతవార్త :



మండల పరిధిలోని పంద్రేగుపల్లి వద్ద ఉన్న బీవీఆర్ క్రషర్ పై గురువారం రాత్రి కొందరు దుండగులు దాడికి పాల్పడిన సంఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.ఖానాపురం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఇటీవల బీవిఆర్ క్రషర్ యజమాని బాజా వెంకటేశ్వర రావును పది లక్షల ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. సదరు క్రషర్ యజమాని బాజా వెంకటేశ్వర రావు డబ్బులు ఇవ్వడానికి నిరాకరించారు. దీంతో కక్ష పెంచుకున్న కొందరు గురువారం రాత్రి బీవిఆర్ క్రషర్ గేట్ వాచ్ మెన్ పై పైచాచకంగా దాడికి పాల్పడి అక్రమంగా ప్రవేశించి క్రషర్ లోని ఇనుపరాడ్లు, గడ్డపారతో పది టిప్పర్లు, ఒక ప్రొక్లైన్ అద్దాలు ధ్వంసం చేశారు. సుమారు 8 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం ముదిగొండ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేయగా శుక్రవారం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ఆటో ట్రాలీ

- తండ్రి, ఇద్దరు కుమారులకు తీవ్ర గాయాలు

కామేపల్లి, మే 16 ప్రభాతవార్త :

మోటార్ సైకిల్‌ను ఆటో ట్రాలీ ఢీకొనడంతో తండ్రి,ఇరువురు కుమారులకు తీవ్ర గాయాలైన సంఘటన కామేపల్లి మండలంలో శుక్ర వారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.గోవిం ద్రాల గ్రామానికి చెందిన చిన్న, అతని భార్య, ఇద్దరు కుమారు లు విగ్నేష్, యోగేష్ లు పండి తాపురంలో బంధువుల ఇంట్లో జరుగుతున్న దశదిన కర్మ కా ర్యక్రమంలో పాల్గొనేందుకు మోటార్ సైకిల్ పై వెళుతుండ గా ముచ్చర్ల బైపాస్ రోడ్డు నుండి పొన్నెకల్లు రోడ్డు వైపు వెళుతున్న ఆటో ట్రాలీ వేగం గా వచ్చి పండితాపురం శివా



లయం శివారులో ఢీకొట్టడంతో మోటార్ సైకిల్ పై ప్రయాణి స్తున్న తండ్రి, ఇరువురు కుమా రులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారికి కామేపల్లి 108 సిబ్బంది ఈఎంటి కొండా ప్రసాద్, పైలట్ రాయల రామా రావు ప్రథమ చికిత్స నిర్వహిం చి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్ కి తర లించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందికి జరిమానాలు

కొత్తగూడెం లీగల్, మే 16 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 09 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ జి. విజయ కథనం ప్రకారం.. వాహనాలు నడుపుతుండగా ఒక్కరిని (1) ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతను మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు అతను నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్.హెచ్. ఓ. జి. రమణారెడ్డి కథనం ప్రకారం... ఇద్దరు (2) మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ. ఐ. జీవనరాజ్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఆరుగురు(6) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

## తాళ్లగూడెంలో పిడుగు పాటు తప్పిన ప్రమాదం

- కాలిపోయిన కొబ్బరి చెట్టు
- ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితుని ఏకరువు



కామేపల్లి, మే 16 ప్రభాతవార్త:

ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షం సమయంలో పిడుగు పడటంతో ప్రమాదం తప్పిన సంఘటన కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వి వరాలు బాధితుని కథనం మేరకు ఇలా ఉన్నాయి.గురువారం రాత్రి భారీ వర్షం కు రవడంతో పిడుగుపాటుకు బండారి రామ య్య కొబ్బరిచెట్టు కాలి పోయింది.వేసవి కాలం ఆరుబయట పడుకుంటానని వ ర్షం కారణంగా తనకున్న రేకుల ఇంట్లో ని ద్రిస్తుండగా భారీ శబ్దం రావడంతో బయ టికి వచ్చి చూసే సరికి కొబ్బరి చెట్టుపై పి డుగు పడినట్లు గుర్తించినట్లు తెలిపారు. అయితే ప్రమాదం మాత్రం తప్పిందని తె లిపారు.ఈనేపథ్యంలో అధికారులు తన కు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని శుక్రవారం కోరారు.

## బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య...

సత్తుపల్లి మే 16 ప్రభాతవార్త :

తండ్రికి కూతురికి ఈ మధ్య జరిగిన స్వల్ప వివాదం చివరకు ఆత్మహత్యకు దారి తీసిన సంఘటన సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ ప్రతాపరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన చీకటి దీప్తి గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ ఫైనల్ ఇయర్ అవుతుంది. బుధవారం తండ్రి చీకటి చెన్నారావుకి దీప్తి మధ్య స్వల్ప ఘర్షణ జరగటంతో మనస్థాపానికి గురై అదే రోజు గంగారంలోని కలుపు మందు తాగి తన చెల్లిరేఖకు ఫోన్ చేసి చెప్పడంతో తల్లిదండ్రులలో హటావోటిన వెళ్లి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కి తరలించి చికిత్స చేస్తుండగా శుక్రవారం ఉదయం దీప్తి మృతి చెందినట్లుగా ఏఎస్ఐ ప్రతాపరెడ్డి తెలిపారు. మృతురాలి తండ్రి చీకటి చెన్నారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామా కి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రతాపరెడ్డి తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతానికి గురై మహిళ మృతి

అశ్వారావుపేట రూరల్, మే 16 ప్రభాతవార్త:



విద్యుత్‌ఘాతానికి గురై మహిళ మృతిచెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన వేల్పుల రూప(22) మద్యాహ్నం ఇంటిఆవరణలో బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. చుట్టుపక్కల వారు గమనించి బంధువులకు సమాచారం ఇవ్వడంతో ఆమెను ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉండగా అందులో ఒక పాప వయస్సు 11నెలలు అని కుటుంభీకులు తెలిపారు. ఆమె మృతితో కుటుంబంలో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొనగా కుటుంబీకుల రోదన స్థానికులను కంటతడి పెట్టిస్తుంది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హిజ్రా ఆత్మహత్య

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సందెల్ల రామాపురం గ్రామ శివారు నందు అటవీ ప్రాంతంలో గురువారం ఓ హిజ్రా చెట్టుకి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బండారి ప్రేమ కుమార్ అలియాస్ మేఘన తండ్రి పేరు బండారి ముత్యాల రావు, వయస్సు : 20 సంవత్సరాలు గల దమ్మపేట మండల పరిధిలోని చలమప్పగూడెం గ్రామం గత 6 నెలల క్రితం తన స్వగ్రామం నుండి వలస వచ్చి బూర్గంపహాడ్ మండల పరిధిలోని సందేళ్ళ రామాపురం గ్రామం లో కారం లస్సి, తోటి హిజ్రా లతో కలసి నివసిస్తూ , వారితో పాటు బిక్షాటన చేస్తున్న సమయం లోనే ఆరోగ్యం బాగోక 16వ తేదీ గురువారం లస్సీ తోటి హిజ్రా లతో కలసి శారద నర్సింగ్ హోం కు తీసుకు వెళ్లి కొన్ని వైద్య పరీక్షలు చేపించగా బండారి ప్రేమ కుమార్ అలియాస్ మేఘన కు హర్మోలలు ఉన్నవని చికిత్స చేయించారని తెలిపారు. అనంతరం రక్తం లో మార్పు ఉన్నదన్న అనుమానం తో ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స చేపించగ హెచ్ఐవి పాజిటివ్ నిర్ధారణ కావడంతో అప్పటినుండి మానసికం గా బాధ పడుతూ , తనలో తాను కుమిలిపోతూ ఈనెల 13వ తేదీ సాయంత్రం 07.30 గంటల సమయం లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి పోగా తన గురించి అప్పటినుండి వెతుకుతున్న క్రమంలో శుక్రవారం ఉదయం మృతుడు బండారి ప్రేమ కుమార్ అలియాస్ మేఘన సందేళ్ళ రామాపురం గ్రామ శివారు అటవీ ప్రాంతం లో గల చెట్టు కొమ్మకు చీరతో ఉరివేసుకొని కనిపించినదని సమాచారం తెలిసి వచ్చి చూడగా బండారి ప్రేమ కుమార్ అలియాస్ మేఘన చనిపోయి ఉన్నదని, ఈ మరణం పై తమకు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని మృతుని బాబాయి బండారి చందర్ రావు ఇచ్చిన పిర్యాదు మేరకు యస్ ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవా యిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు .. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.





# భద్రాచలం




## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు వాస్తవ్యులు సీహెచ్.సరస్వతి రూ.2లక్షల విరాళం అందజేశారు. శుక్రవారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన ఈమె ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వసుధ చేయూత

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం కు చెందిన ఇరువురు మహిళలకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతను అందించింది. అలవాల విజయ, ఎస్.మమత లకు వసుధ ఫౌండేషన్ రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఇరువురు తమకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ను ఆశ్రయించగా సానుకూలంగా స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు. ఈ క్రమంలో విజయ, మమతలకు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ...మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలకు విద్యా వైద్య అవసరాల కోసం వసుధ ఫౌండేషన్ అందిస్తున్న చేయూత ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో సైతం వసుధ సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



## కలుషిత నీటి నివారణ చర్యలు చేపట్టాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

ఇటీవల కొంతకాలంగా భద్రాచలం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీకు భగీరద మంచి నీటి సరఫరాలో మురుగు వాసన, బురుజు తో కూడిన నీటిసరఫరా జరగటాన్ని సంబంధిత అధికారులు ద్రుష్టి పెట్టి పరిశీలించి నివారించాలని, కలుషిత నీరు తాగి అనారోగ్యం పాలు గాకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కాలనీ వాసులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణకు రక్షిత మంచినీటి ప్రాధాన్యత ఎంతో వుందని, రోగాలబారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ందేనని అన్నారు. లేని యెడల దశల వారీ ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు కెచ్చెల కల్పన , డివిజన్ నాయకులు సాయన్న శివ, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు మునిగెల మహేశ్వరి, నాయకులు కుమారి, రమాదేవి, షకీరా, నసీమా, లక్ష్మి, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.




## డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా దుమ్ముగూడెం మండలం పర్ణశాల పి.హెచ్.సి వైద్యాధికారిణి డా. రేణుక రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం డెంగ్యూ వాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమల ద్వారా వచ్చే వ్యాధి అని, దోమల పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ర్యాలీలో హోమియో డాక్టర్ రాజేష్, పిహెచ్ఎన్ వెంకట నరసమ్మ,హెచ్‌వీ అమ్మాజీ, హెచ్ఏ నాగేశ్వరరావు, పీహెచ్సీ సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.




## మరో వివాదంలో కొండా సురేఖ

**మంత్రులు డబ్బులు తీసుకుని పనిచేస్తారని వీడియో వైరల్**

**తన మాటల్ని బి ఆర్ ఎస్ సోషల్ మీడియా వక్రీకరించిందని ఫైర్**

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**



గత కొంతకాలంగా వివాదాల సుడిగుండంలో చిక్కుకుంటున్న కొండ సురేఖ మరోసారి వివాదంలో చుక్కుకున్నారు.. గురువారం వరంగల్ లోని ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నేను కూడా ఒక మంత్రినినని మిగతా మంత్రులు కూడా డబ్బులు తీసుకొని పనులు చేయడం ఫైళ్లపై సంతకాలు చేయడం సర్వసాధారణమని మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో మంత్రి కొండా సురేఖ శుక్రవారం ప్రత్యేకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన మాటలను బిఆర్ఎస్ సోషల్ మీడియా వక్రీకరించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది.. తాను ఇప్పటి ప్రభుత్వ మంత్రులపై కామెంట్ చేయలేదని గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కమిషన్లు తీసుకుని పనులు చేశారని మిషన్ కాకతీయ నుండి మొదలు కాళేశ్వరం ప్రాజెక్టు వరకు కోట్ల కమిషన్లు తీసుకుని పనులు చేశారని అన్నానని తన మాటల్ని బిఆర్ఎస్ సోషల్ మీడియా ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టారని దీనిపై సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అయితే తన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో దిగులుతో వరంగల్ నగరంలోని ముందుగా షెడ్యూల్ చేసిన అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు.

## మే 20న లేబర్ కోడ్ లు రద్దు చేయాలని నిరసనలు

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

జూలై 9న జాతీయ సమ్మె సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు జూలై 9న అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కోరారు. శుక్రవారం కాజీపేట ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో విస్తృతస్థాయి సమావేశం జరిగింది..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు సమావేశమై దేశంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మే 20, 2025న జరగాల్సిన అఖిల భారత సార్వత్రిక సమ్మెను వాయిదా వేయాలని నిర్ణయించారనీ, ఎ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జూలై 9, 2025న అఖిల భారత సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఆయన తెలిపారు, దీనిని కార్మికులు యజమానులు గ్రహించాలని కోరారు..మే 20న పనిప్రదేశాలలో, జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని సహజవానులను బడా పెట్టుబడిదారులకు అప్పగించే ఆలోచనలు విరమించుకోవాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అనధికారికంగా అమలు చేస్తుందని తక్షణమే అలాంటి చర్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు 8 గంటలకు పనికి బదులు 12 గంటలు తక్కువ వేతనాలతో ఈఎస్ఐ పిఎఫ్ లేకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని గౌరవ వేతనం పేరుతో స్కీం వర్కర్లకు తక్కువ వేతనాలు ఇస్తూ ఉన్నారని ఆయన మండిపడ్డారు పోరాటాలు చేస్తుంటే సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నిర్బంధం ద్వారా పోరాటాలను అణిచివేస్తుందని ఇది సరికాదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ యొక్క విస్తృత సమావేశానికి ఇమ్మడి సాగర్ అధ్యక్షత వహించారు. సిఐటియు కాజీపేట మండల కార్యదర్శి కారు ఉపేందర్ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎన్ రజిత, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓ సాంబయ్య, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరకిల వెంకటేశ్వర్లు, మంద భాస్కర్, సుధాకర్, ప్రకాష్, వెంకన్న రామంచ సారంగపాణి గద్దం అశోక్‌తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు






**కొత్తగూడెం క్రైం, మే 16 – ప్రభాతవార్త:**

స్థానిక హేమచంద్రాపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది,ఆర్మడ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు, మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. యోగా,ధ్యానం వంటిని అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా,చురుకుగా పాల్గొనవచ్చని కొత్తగూడెం డిఎస్పీ అన్నారు. కావున పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు లాల్ బాబు, సిబ్బంది హాజరయ్యారు.

# టాస్క్ ఫోర్స్ ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాదులు

**కొత్తగూడెం లీగల్, మే 16 – ప్రభాతవార్త:**

గంజాయి అక్రమ రవాణాను నిరోధించినందుకు డిజిపి డాక్టర్ జితేంద్ర ఐపీఎస్ వారు హైదరాబాద్ లకిడికపూల్ లోని వారి కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై జలకం ప్రవీణ్కు ప్రశంసాపత్రంతో పాటు నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈ సందర్భంగా శుక్రవారం కొత్తగూడెంలో ఎస్సై ప్రవీణ్ను అభినందిస్తూ టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ యాస యుగంధర్, ఐలు జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పు శెట్టి సునీల్ కుమార్ సన్మానించారు.



# కేంద్ర కార్మిక సంఘాల వేదిక దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా

**రుద్రంపూర్, మే 16 – ప్రభాతవార్త:**

జేఏసీకేంద్ర కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర రంగాల సమాఖ్యలు/సంఘాల సంయుక్త వేదిక మే 15, 2025న న్యూఢిల్లీలో సమావేశమై మే 20 సమ్మె వాయిదా నిర్ణయం తీసుకున్నారని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లిఖార్జున్ రావు, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టిబిజికేఎస్ బ్రాంచి కార్యదర్శి గడప రాజయ్య పేర్కొన్నారు. శుక్రవారం పీవీకే గనిలో నిర్వహించిన ఫిట్ మీటింగ్లో జేఏసీ నాయకులు మాట్లాడుతూ పహల్గామ్లో 26 మంది అమాయకులను బలిగొన్న దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను మరియు భారత సాయుధ దళాల పోరాట సమ్మె చర్యలను కార్మిక సంఘాల నేతలు గమనించారని అన్నారు. పహల్గామ్లో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రవాద దాడిని ఉమ్మడి వేదిక తీవ్రంగా ఖండించారు, దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితిని సముచితంగా పరిశీలించిన తర్వాత, దేశంలోని బాధ్యతాయుతమైన దేశభక్తి పౌరులలో అంతర్భాగంగా ఉమ్మడి వేదిక, కార్మిక కోడ్ల అమలు మరియు



కార్మికులు, రైతులు మరియు సాధారణంగా ప్రజల ఇతర చట్టబద్ధమైన డిమాండ్లకు వ్యతిరేకంగా జూలై 9, 2025 వరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వాయిదా వేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు గట్టయ్య, హుమాయూన్, ఎస్. నాగేశ్వరరావు, బూటక రాజేశ్వరావు , చిలకరాజయ్య, సకినాల సమ్మయ్య, గడల నరసింహారావు, హరీష్, కూసన వీరభద్రం, బోరింగ్ శంకర్, వల్లాల సాంబమూర్తి , కృష్ణ, రామస్వామి, సీతారాం, బాలు, రాంమోహన్, వీరన్న, సుమన్, రమాకాంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన సయ్యద్ గౌస్ దంపతులకు ఘన సన్మానం

**కొత్తగూడెం టౌన్, మే 16 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో 32 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ సంస్థ మనుగడ లక్ష్యంగా తన వంతు బాధ్యతగా విధులు నిర్వహించిన సీనియర్ సెక్యూరిటీ అధికారి సయ్యద్ గౌస్ దంపతులకు శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా లో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీఎం సెక్రటరీ లక్ష్మినారాయణ హాజరై పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రిటైర్డ్ సెక్యూరిటీ ఆఫీసర్ సయ్యద్ గౌస్ మాట్లాడుతూ... సంస్థలో ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న తన పట్ల అధికారులు చూపించిన ఆదరణను అదేవిధంగా తోడ్పాటును ఎన్నడు మరువలేనని నా వంతు బాధ్యతగా సంస్థకి సేవ చేయడం తనకి గర్వంగా ఉంది అని ఆయన తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం మాట్లాడుతూ సంస్థ మేము సమానం అనుకుంటూ ప్రతి ఒక్క కార్మికుడు నిరంతరం అంకితభావంతో పని చేస్తుంటారని, పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయుష్, ఆరోగ్యాలతో సంతోషంగా గడపాలని, ఎల్లవేళలా సంస్థ ప్రతి కార్మికుడికి తోడ్పాటునందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఎస్ఓటు జీఎం వేణుమాధవ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకిర్ హుస్సేన్, జూనియర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిమ్మెదార్స్, యాక్టింగ్ జిమ్మేదార్స్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, వారి కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం సంతోషంగా ఉంది

### - రేపు కొత్తగూడెంలో తిరంగా ర్యాలీ

**కొత్తగూడెం, మే 16 – ప్రభాతవార్త:**



ఆపరేషన్ సింధూర్ పేరుతో నిర్వహించిన దాడిలో భారత్ ఘన విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని బీజేపీ జిల్లా బైరెడ్డి ప్రభాకర్రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి సూపర్బజార్, త్రీటౌన్ సెంటర్ వరకు తిరంగా ర్యాలీ జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు, అభిమానులు, మేము సైతం అనే సందేశంతో ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. పాక్ ఎత్తులను చిత్తుచేసి మన సత్తాను చాటుకోవడం గర్వకారణమన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఉపాధ్యాయులు పోక్సో చట్టం, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో ఉండాలి...

### - కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**కొత్తగూడెం క్రైం, మే 16 – ప్రభాతవార్త:**



జిల్లా విద్యా శిక్షణా కేంద్రం కొత్తగూడెంలో జరుగుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోక్సో చట్టం, బాలికల అక్రమ రవాణా, సైబర్ నేరాల పట్ల ఉపాధ్యాయులందరికీ డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ వివరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవలం నేరం చేయడమే కాకుండా, నేరాన్ని దాచిపెట్టడం కూడా నేరంగా పరిగణించబడుతుందని తెలియజేశారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చిన దగ్గర నుండి పాఠశాల నుండి వెళ్లే వరకు కూడా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని, తెలియని కాల్స్ కు సమాధానం ఇవ్వడం వల్ల మన అకౌంట్ హ్యాక్ అయి అందులో ఉన్న సొమ్ము మొత్తం చోరీకి గురవుతుందని, అందుకే అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ కానీ వీడియో కాల్స్ కానీ సమాధానం ఇవ్వవద్దని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ వి. సతీష్ కుమార్, 1 టౌన్ సీఐ కరుణాకర్ , ఎస్సై విజయ, రిసోర్స్ పర్సన్లు సైదులు, మీరా హుస్సేన్, మురళి హరిబాబు లు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ....

**కొత్తగూడెం, మే 16 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ నేతృత్వంలో ర్యాలీని నిర్వహించింది. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ... డెంగ్యూ నివారణ, నియంత్రణ గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని నొక్కి చెప్పారు. ఈ సంవత్సరం "చెక్, క్లీన్ అండ్ క్లియర్" అనే థీమ్ పౌరులు నీటి స్తబ్దతను తనిఖీ చేయాలని, దోమల లార్వాలను నాశనం చేయడానికి ఆయిల్ బాల్స్ ఉపయోగించి శుభ్రం చేయాలని, నిల్వ చేసిన నీటిని ఒక మూత లేదా గుడ్డతో క్లియర్ చేయాలని లేదా కవర్ చేయాలని కోరుతున్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ (మలేరియా) డాక్టర్ పి. స్పందన, థీమ్ను అమలు చేయడంలో, స్థానిక ప్రాంతాలలో డెంగ్యూ ప్రమాదాన్ని తగ్గించడంలో సమాజ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఈ ర్యాలీని డాక్టర్ భాస్కర్ ముర్రేడు వాగు వద్ద జెండా ఊపి ప్రారంభించి రైల్వే స్టేషన్ వద్ద ముగించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్. జయలక్ష్మి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యుపిహెచ్సి) నుండి వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బంది, కుమార్ స్వామి, జేతు నగేష్, చేతన్ వంటి మలేరియా సిబ్బంది ఇందులో చురుకుగా పాల్గొన్నారు.



# రూ.1.95 కోట్లతో అబివృద్ధి పనులకు శంకుస్థాపన

**- నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన**

**- కార్పోరేషన్ ఏర్పాటుతో నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసుకుందాం**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ, మే 16 – ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ కాలనీ నెహ్రూ నగర్ శివనగర్ పేట చెరువు శ్రీనివాస్ కాలనీ అయ్యప్ప నగర్ ప్రాంతాలలో రూ 1 కోటి 95 లక్షల 90 వేల నిధులతో సీసీ రోడ్లు సిసి డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రతి బస్తీలో రోడ్లు డ్రైన్ ల నిర్మాణ పనులు పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రహదారులు త్రాగునీరు విద్యుత్ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని ఒక్కొక్కటిగా ప్రతి పనిని పూర్తి చేసి తీరుతామని తెలిపారు. పాల్వంచ కొత్తగూడెం మున్సిపాలిటీలు కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకున్నామని కార్పొరేషన్ ఏర్పాటుతో నగరాలకు దీటుగా పాల్వంచ మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. శనివారం పాల్వంచ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రానున్నారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి శేరీ సాబీర్ పాషా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కనకాల అనంత రాములు, సీపీఐ పట్టణ కార్యదర్శి అదుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, వల్లపు యాకయ్య, గౌస్, శీతి రెహమాన్, కరీం, కోరే కృష్ణ, కొత్త సురేష్, బిక్కులాల్, బీవీ సత్యనారాయణ, జకరయ్య, ఫ్రగిరి, నిమ్మల రాంబాబు, ఆవుల సతీష్, భీమా నాయక్, కుర్రు రమేష్, గణేష్, ఆదినారాయణ, రాజేష్, కొండా వెంకన్న , బట్టు మురళి, పైడిపల్లి దుర్గా మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, పాల్వంచ సిఐ, ఎస్సై, ఎలక్ట్రికల్ తిదిని, మిషన్ భగీరథ ఏడి, పట్టణ మండల శిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి...

**- ఆదివాసి ప్రాంతంలో క్యాంపులను ఎత్తివేయాలని అన్ని పార్టీలతో నిరసన**

పాల్వంచ, మే 16 – ప్రభాతవార్త:




ఆపరేషన్ కగార్ ఆపివేయాలని,ఆదివాసి ప్రాంతంలో ఏర్పరిచిన క్యాంపులను ఎత్తివేయాలని ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ ఆపేయాలని, ఏజెన్సీ గ్రామాలలో మోహరించిన, చుట్టుముట్టిన కేంద్ర సైనిక బలగాలు వెనక్కి రావాలని మావోయిస్టు పార్టీతో చర్చలు కొనసాగించాలని కోరుతూ పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో అన్ని రాజకీయ పార్టీలు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం టీజేఎస్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,సిపిఎం,కాంగ్రెస్ టిఆర్ఎస్ ప్రసంగిస్తూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక మావోయిస్టు పార్టీని ఆపరేషన్ కగార్ పేరుతో అంతం చేస్తామని మార్చి 2026 నాటికల్లా నక్సల్స్ లేకుండా చేస్తామని ప్రకటిస్తూ ఆదివాసి ప్రాంతాలలో ఆదివాసీలకు ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ నూతన అటవి సంరక్షణ నియమాలు పేరుతో కొత్త చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ సంస్థలకి ఆదివాసీల ప్రాంతాలలో ఉన్న ఖనిజ సంపదను అప్పజెప్పడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తా ఉంది.ఆదివాసి ప్రాంతాల్లో 89 రకాల ఖనిజ సంపద ఉన్నదని వాటిని స్వాధీనపరచుకోవడం కోసం దాడులు,అత్యాచారాలు,ఎన్కౌంటర్లు కొనసాగిస్తా ఉంది.280 కిలోమీటర్ల వైశాల్యం కలిగిన కర్రెగుట్టను టార్గెట్ గా చేసుకుని 25 లక్షల సైన్యం జల్లెడ పడుతుందని వారు అన్నారు. ఆదివాసి ప్రాంతాలలో విచ్చలవిడి క్యాంపుల్ని పెట్టి ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్న సైన్యం వెనకకు రావాలని,శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టుల తోటి కేంద్ర ప్రభుత్వం చర్చలు కొనసాగించాలని ప్రజాస్వామికంగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పరిగెడ దేవదానం,శ్రీపాద సత్యనారాయణ, మంజూరు అలీ,రామ్ చంద్రరావు, అఫ్జల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు పథకాలు వర్తింపజేయాలి

**- రాజకీయాలకతీతంగా ఎంపిక జరగాలి**

**- జిల్లా బిఆర్ఎస్ మైనారిటీ నేత గౌసుద్దీన్**

కారేపల్లి మే 16 ప్రభాతవార్త :



అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని రాజకీయాలకతీతంగా అధికారుల ఎంపిక ఉండాలని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసిద్దీన్ అన్నారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలులో పూర్తిగా విఫలమైందన్నారు .రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరీలో రాజకీయ జోక్యం ఉండరాదని నిజమైన లబ్దిదారులకు ఇవ్వాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల అమలు కార్యక్రమంలో అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని డిమాండ్ చేశారు.పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్దిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు.. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని, సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

పాల్వంచ, మే 16 – ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో వైభవంగా అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. మేళతాళాలతో అమ్మవారి జన్మస్థలం వద్ద అర్చకులు కుంకుమ, పంచామృతాలు సమర్పించారు. అనంతరం మూలవిరాట్కు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావులు పాల్గొన్నారు.



# ప్రపంచ డెంగ్యూ నిర్మూలన దినోత్సవ అవగాహన ర్యాలి

తల్లాడ, మే 16, ప్రభాతవార్త

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహన్ ఆధ్వర్యంలో ప్రపంచ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు, వ్యాధి రావటానికి కారణాలు, డెంగ్యూ వ్యాధి నిర్మూలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, డాక్టర్ నీలిమ, హెల్త్ సూపర్వైజర్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, ఝాన్సీ, లక్ష్మీ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.



## . హన్మకొండ జిల్లా పరిధిలో ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణి : డి ఈ ఓ శ్రీమతి డి. వాసంతి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 16 :*

హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణి 16052025న జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ప్రారంభించారు. కాజీపేట (24,972) మరియు కమలాపూర్ (15,932) మండలాలకు సంబంధించిన ప్రభుత్వ పాఠ్యపుస్తకములను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ల ద్వారా పంపిణి చేశారు. ఇట్టి పాఠ్య పుస్తకములు పంపిణి చేయబడుచున్నవి. కావున ఎం ఈ ఓ లు మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకు తెలియజేయనైనది.

## యంసిపిఐ(యు) లో భిన్నాభిప్రాయాలు దిద్దుబాటు

### ఐక్యతతో ముందుకు వెళ్ళాలని మే 2 న జోద్ పూర్ రాజస్తాన్ సమావేశం తీర్మానం

*మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

గత ఆరు సంవత్సరాలుగా పార్టీ లో నెలకొన్న భిన్నాభిప్రాయాలు చర్చలు తరువాత 2025 మే 2 వ తేదీన రాజస్థాన్ రాష్ట్రం జోద్ పూర్ లో కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, కామ్రేడ్ కుల్దీప్ సింగ్ ల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, కామ్రేడ్ కుల్దీప్ సింగ్, కామ్రేడ్ గోపి కిషన్, కామ్రేడ్ ప్రేమ్ సింగ్ భంగ్, కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, కామ్రేడ్ అనుభవ్ దాస్ శాస్త్రీ, కామ్రేడ్ రాంపాల్ షైనీ, కామ్రేడ్ మహేందర్ నేహా గార్లు ఈ సమావేశం లో పాల్గొన్నారు. పార్టీ లో తల ఎత్తున వివిధ భిన్నాభిప్రాయాల పై లోతుగా చర్చించి పార్టీ కార్యక్రమం,2006 లో యూనిటి చండీగఢ్ మహాసభ కార్యక్రమం వెలుగు లో నిర్మాణం పై చర్చ జరిగింది. చర్చల అనంతరం భిన్నాభిప్రాయాలు ఉన్నంత మాత్రాన పార్టీలో దూరంగా దూరంగా , ఉండటం కానీ ఇతర పేర్లతో పార్టీ నిర్మాణం నకు నష్టం చేసుకోవడం,దేశం లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో వేరు, వేరు గా ఉండటం సహేతుకమైన విధానం కాదని త్వరలో జాతీయ స్థాయిలో సమావేశం నిర్వహించి ఏక నిర్మాణం నకు చర్యలు తీసుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

## ఇంజినీరింగ్ ఫీజులు పెంచా లని అలోచన చేయడం సిగ్గు చేటు

### తి.నీదీళీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

*మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

రాష్ట్రంలోని ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బీ కేటగిరీ సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు.



డొనేషన్ల పేరుతో రూ. లక్షలు వసూలు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్న కాలేజీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయివేటుఇంజినీరింగ్ కాలేజీలు ఫీజులు పెంచాలంటూ టీఏఎఫ్ఆర్సీ ముందు ప్రతిపాదనలు ఉంచాయని తెలిపారు. వాటిని తిరస్కరించాలని కోరారు. ఇప్పటికే ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు అధిక ఫీజులను వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడు తున్నాయని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయం మార్చాయని తెలిపారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య అందకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హతలేని వారితో కాలేజీలను నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. తనిఖీల సమయంలో కొందరు అధ్యాపకులను నియమించు కుంటున్నాయని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణి

### హనుమకొండ డి ఈ ఓ డి. వాసంతి

*ప్రభాతవార్త,( విద్యా విభాగం) మే 16 ,*

హనుమకొండ హనుమకొండ జిల్లాలోని ప్రభు త్వ పాఠశాలల విద్యార్థులకు ఆదివారం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిణి డి. వాసంతి ప్రారంభించారు. కాజీపేట (24,972) మరియు కమలాపూర్ (15,932) మండలాలకు సంబంధించిన ప్రభుత్వ పాఠ్యపుస్తకములను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ల ద్వారా పంపిణి చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

### జ్ఞాపకాలను నెమరు వేసుకున్న స్టూడెంట్స్

*శాయంపేట, మే 16,(ప్రభాతవార్త)*

మండలంలోని కొప్పుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 1997 పదోతరగతి చదివిన విద్యార్థులు ఆత్మకూర్ మండలం లోని గుడెప్పాడ్ ఎన్ ఎస్ ఆర్ హోటల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 28 ఏండ్ల తర్వాత తమ స్నేహితులు,చదువు



చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసు కుంటూ సందడిగా గడిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఒ కరిని ఒక రు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన ఉపాధ్యాయులు మల్లారెడ్డి, శ్రీనివాసాచారి,ఉమామహేశ్వర్ ,రాజ మల్లయ్య, మోహన్ రెడ్డి, సమ్మయ్య, మహిముద్దీన్, గ్రామ మాజీ సర్పంచ్ వంగాల నారాయణరెడ్డి, అప్పటి విద్యా కమిటీ చైర్మన్ తడుక రాజయ్య, అప్పటి అటెండర్ సాంబయ్య ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవి తంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదిం చారు.

## అన్ని సామాజిక వర్గాలకు విద్య , ఉద్యోగ, ఆరోగ్య ,ఆర్థిక సంక్షేమ,ఉపాధి ,రాజకీయ అవకాశాలు కల్పించాలి

### :పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే వెంకటేష్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఆరెకటిక సంఘం నేత రావులకార్ వెంకటేశ్ మాట్లాడుతూ.. ఇటీవల కరీంనగర్ లో జరిగిన ఆరెకటికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం ఉపాధ్యక్షుడు ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా ఆరెకటికలకు అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటువిద్య ,ఉద్యోగ ,ఆర్థిక ,సంక్షేమ,రాజకీయ లబ్ధి చేకూరలేదని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలోనూ,శాసనమండలిలోనూ, పార్లమెంట్ లోనూ కూడా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన అరె కటిక సామాజిక వర్గానికి చెందిన సభ్యుడు లేడని తన మనోగతాన్ని వ్యక్తం చేశారు. 70 సంవత్సరాల కాలం నుండి ఏలిన నేటి ప్రభుత్వం వరకు ఆరెకటిక సామాజిక వర్గానికి అన్ని అన్యాయాలే జరిగాయన్నారు.ఇవి ప్రభుత్వ వైఫల్యాలే అని ఈ సందర్భంగా అన్నారు . గత ప్రభుత్వము 10 సంవత్సరాల పాలనలో ఒరిగిందేమీ లేదని నేటి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వాలు యొక్క వైఫల్యమే అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 2026 పార్లమెంటు నియోజకవర్గాల చట్టం పునర్విభజనలో భాగంగా 119 నుండి 143 శాసన సభ్యుల స్థానాలను పెంచాలని అన్నారు .శాసనమండలిలోనూ , టీచర్స్ ఎమ్మెల్సీ లలో ,పార్లమెంటు లోను తమ అరె కటిక సమాజానికి చెందిన సభ్యులకు అవకాశం ప్రభుత్వం కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఆరెకటికలుగా మేము కమ్యూనిటీ పరంగా ఎన్నో బాధలను అవమానాలను వృత్తిపరంగా అనుభవిస్తున్నామని మా సామాజిక వర్గం ఈశాన్య 12 రాష్ట్రాలలో ఎస్సి ఉపకులాలుగా ఉన్నాయని తెలియజేశారు . ప్రస్తుతము ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వంలో కొనసాగుతున్న వీరేంద్ర కుమార్ కటిక్ కూడా ఆరెకటిక సామాజిక వర్గానికి చెంది మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తికంఘర్ ఎంపీ స్థానానికి దళిత సామాజిక వర్గానికి చెందిన మేము గర్విస్తున్నామని ఆర్కే వెంకట్ అన్నారు . ప్రస్తుతం వీరేంద్ర కుమార్ సోషల్ జస్టిస్ మినిస్టర్ గా వ్యవహరిస్తున్నారని తెలియజేశారు .






## కాంగ్రెస్ పార్టీ బలోపేతంకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - సంస్థాగత ఎన్నికల సన్నాహక ఏర్పాట్లు

మధిర మే 16 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ఎన్నికల సన్నాహక సమావేశం స్థానిక రెడ్డి గార్డెన్స్ కళ్యాణమండపంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ జిల్లా అబ్జర్వర్ బత్తిని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముందుందని సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలి అన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నందున గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయటానికి సిద్ధంగా ఉన్నదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అర్హులకు అందేలా కృషి చేయాలని అన్నారు.. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర, ఎర్రుపాలెం, బోనకల్ చింతకాని ముదిగొండ మండలాల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, గాలి దుర్గారావు,అంబటి వెంకటేశ్వరరావుకొమ్మినేని రమేష్ బాబు లతో పాటు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన భూభారతి రెవిన్యూ సదస్సులు భూ సమస్యలు పరిష్కారమే ధ్యేయం

### - తాసిల్దార్ పొన్నం చందర్, రాంబాబు

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ భూభారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా శుక్రవారం ముగిశాయి ఈ సందర్భంగా తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించేందుకుగాను ఈ రెవెన్యూ భూభాగ సదస్సులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.శుక్రవారం జరిగిన గోవిందపురం (ఏ) రెవిన్యూ సదస్సులో 59 దరఖాస్తులు రైతులు అధికారులకు అందజేశారని వచ్చినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్. ఐ లు నవీన్ కుమార్. మైధిలి రెవెన్యూ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు

# ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించాలి

**- 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ**
**- వీడియో కాన్ఫరెన్స్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

కొత్తగూడెం, మే 16 – ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించి 48 గంటలలో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలసి వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ సాఫీగా చేపట్టాలన్నారు. అకాల వర్షాలు కురుస్తునందున ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాలలో లోడింగ్ చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఇందుకు జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవంత రాలకు తాగులేకుండా సాఫీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 34 వేల 300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాలకు ఎప్పటికప్పుడు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం ఎంత వచ్చినా ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రానున్న పది రోజుల్లో జిల్లాలో మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అందరు మిల్లర్లతోపాటు ఇతర జిల్లాలోని మిల్లర్లతో కూడా సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, విద్యచందన, పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో సమీక్ష నిర్వహించిన సింగరేణి సంస్థ సీఎండీ

కొత్తగూడెం, మే 16 – ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో శుక్రవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ సమీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భముగా సీఎండీ ఇంటర్నల్, ఎక్స్టర్నల్ నియామకాలు, విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులపై తీసుకునే క్రమశిక్షణాచర్యలు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కారుణ్య నియమకాలు, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ చెల్లింపులు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, క్వార్టర్స్, ఉద్యోగుల పదోన్నతులు, పారిశ్రామిక సంబంధాలు వంటి అంశాలపై సమీక్షించారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్షం వహించకూడదు కూడదు అని అన్నారు. ముఖ్యముగా విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్, సిఎస్ఆర్ విభాగాల పనితీరుపై కూడా సమీక్షించటం జరిగినది. ఈ కార్యక్రమములో డైరక్టర్(పా)పి పి కే.వెంకటేశ్వర్లు జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్‌సి బెర్నడెట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, హెచ్ఓడి(ఐఈ) బొజ్జ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో విద్యార్థుల స్పాట్ కౌన్సిలింగ్ విజయవంతం

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

2025-26 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలో గల గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలలో బాలికల ప్రవేశము కొరకు గురుకుల జూనియర్ కళాశాల, భద్రాచలంలో నిర్వహించిన స్పాట్ కౌన్సిలింగ్ విజయవంతంగా ముగిసినదని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని గురుకుల జూనియర్ కళాశాలలో బాలికలకు నిర్వహించిన ఇంటర్మీడియట్ బాలికల సీట్ల భర్తీ కౌన్సిలింగ్ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి బాలికలు ఈ స్పాట్ కౌన్సిలింగ్లో వివిధ కోర్సులకు దరఖాస్తులు చేసుకోగా వారిని కౌన్సిలింగ్ మరియు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి మెరిట్ ప్రకారము విద్యార్థినిలు కోరుకున్న కళాశాలలకు భర్తీ చేయడం జరిగిందని, మొత్తం 737 సీట్లకు గాను 737 సీట్లు 100 శాతంతో భర్తీ చేయబడ్డాయని ఆయన అన్నారు. ఈ స్పాట్ కౌన్సిలింగ్లో బి.అరుణకుమారి, ప్రాంతీయ సమన్వయ అధికారిణి, ఖమ్మం రిజియన్ ఆధ్వర్యంలో ఏ.పద్మావతి, ప్రిన్సిపాల్, టీజీటీడబ్ల్యూఆర్ఐసీ -సీవోఈ (జీ) భద్రాచలం, ఎన్.చైతన్య, ప్రిన్సిపాల్, టీజీటీడబ్ల్యూయూఆర్ఐసీ (జీ), అన్నపురెడ్డి పల్లి కమిటీ సభ్యులతో పాటు వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ నాగేంద్రమ్మ, కొత్తగూడెం, వీ.రాణి, మణుగూరు, కే.మాధవి, సంధ్యరాణి, సూదిమళ్ళ, మాధవిలత, వైరా, కే. పుల్లమ్మ,అంకంపాలెం, గురుకులం కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గోకుల రామంలో గోవులకు మరో రెండు షెడ్లు

**-విరాళం అందించిన ప్రవాస భారతీయులు**
**-భూమి పూజ నిర్వహించిన దేవస్థానం ఈవో**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కు చెందిన ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఉన్న శ్రీ గోకుల రామంలో మరో రెండు షెడ్లను గోవుల కోసం నిర్మించనున్నారు. ఇందుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని ప్రవాస భారతీయులు సూది రెడ్డి రామకృష్ణారెడ్డి శాంత, సత్యనారాయణ రెడ్డి, విజయలు అందజేశారు. ఒక్కొక్క షెడ్డును రూ.20 లక్షలతో నిర్మించనుండగా దీనికి సంబంధించిన పనులకు భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి శుక్రవారం భూమి పూజ పనులు నిర్వహించారు. ఈ సమయంలో విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం ఇతర ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఇప్పటికే గోవులకు రెండు షెడ్లు ఉండగా మరో రెండు షెడ్ల నిర్మాణం దేవస్థానం అధికారులు చేపడుతున్నారు.



# ఆదివాసి అభివృద్ధికి తోడ్పాటు అందించండి

**-బ్యాంబో ఇండస్ట్రీస్ సీఈఓను కోరిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

చంద్రుగొండ ప్రభాతవార్త :



ఆదివాసీలు చేపట్టిన బ్యాంబో క్లస్టర్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని బ్యాంబో ఇండస్ట్రీస్ ఫౌండేషన్ బెంగుళూరు సీఈవో నేజు జార్జ్ ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు మండలంలోని బెండలపాడు గ్రామ శివారులో గల బ్యాంబో క్లస్టర్ను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్. బెంగళూరు బృందంతో కలిసి సందర్శించినారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన బృందం కు క్లస్టర్ వెదురుతో చేస్తున్న ఉత్పత్తులను కలెక్టర్ చూపించారు ఇక్కడ క్లస్టర్ అభివృద్ధికి కావలసిన సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు మరింత నైపుణ్యంతో ఉత్పత్తుల తయారీలో తీసుకోవాల్సిన శిక్షణపై ఇరువురి మధ్య చర్చకు వచ్చింది ఈ కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన దివ్య. తాసిల్దార్. సంధ్యారాణి. ఎంపీడీవో బయ్యారపు అశోక్. క్లస్టర్ డైరెక్టర్ బొర్రా సురేష్. గ్రామస్తులు రాము. తేజవతి బాబు. రామకృష్ణ. రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగోపతి చెరువులో మట్టి దందా..?

**అనుమతి లేకుండా మట్టి తరలింపు..!**

కొణిజర్ల మే 16 ప్రభాత వార్త:



మండల పరిధిలో రాత్రి సమయంలో చెరువు మట్టి తరలిస్తూ మట్టి దందాకు తెర లేపిన ఘటన చిన్నగోపతి గ్రామంలో గురువారం రాత్రి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే పెద్దగోపతి అమ్మపాలెం ప్రధాన రహదారికి ఆనుకోని ఉన్న చిన్నగోపతి చెరువులో ప్రభుత్వ అనుమతి లేకుండా కొందరు గుర్తు తెలియని వారు గురువారం రాత్రి 9 గంటల సమయంలో జెసీబీ, ట్రాక్టర్ల సహాయంతో చెరువు మట్టిని అడ్డు,అదుపు లేకుండా యదేచ్ఛగా తరలిస్తుండడం వెలుగులోకి వచ్చింది. అది చుసిన ప్రజలు ముక్కున వేలేసుకొని చేసే మట్టి దొంగపనిని కూడా దర్జాగా చేయడంవెనుక అధికారులు అండదలు ఉండి ఉండొచ్చనే సందేహం వెళ్ళబుచ్చుతున్నారు. ఇట్టి విషయమై సంబందిత ఎన్ఎస్పి ఇరిగేషన్ డిఈ గౌతమి శిల్ప ను వివరణ కోరగా ప్రస్తుతం కొణిజర్ల మండల పరిధిలో ఏ ఒక్క చెరువునుండీ మట్టి తోలుకోవడానికి పర్మిషన్ ఇవ్వలేదని, ఒకవేళ పర్మిషన్ ఉన్నా కూడా రాత్రి సమయంలో మట్టి తోలడం చట్ట విరుద్ధమని, ఆ విధంగా ఎవరైనా అక్రమంగా చెరువుల నుండి మట్టితోలుతూ చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సంబందిత ఘటనపై సిచారణ చెపడతామని తెలిపారు.

# రాష్ట్ర జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు

**-పశువుల అక్రమ రవాణా నియంత్రణ చర్యలు**
**-నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్**
**-పోలీస్ పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయం**
**-వీడియో కాన్ఫరెన్స్ లో కమిషనర్ సునీల్ దత్**





క్రైమ్ ఖమ్మం మే 16 ప్రభాతవార్త :

రాష్ట్ర జిల్లాల సరిహద్దుల్లో పశువుల అక్రమ రవాణాన్ని అరికట్టానికి ఏడు చెక్పోస్టు లు ఏర్పాటు చేశామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు తెలిపారు. శుక్రవారం కమిషనరేట్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు నిరంతరం పర్యవేక్షణలో ఉండే విధంగా పోలీస్ పస్సం వద్ద శాఖ షిపిట్లు వారీగా సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు, పండుగల ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల మీద దృష్టి పెట్టాలన్నారు, మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టి అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్ పని చేస్తుందన్నారు, మత పెద్దలతో శాంతి సమీక్ష సమావేశం నిర్వహించి భద్రతాపరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు, పశువులను రవాణా చేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రామాణిక పత్రాలు స్పష్టంగా ఉంచాలన్నారు, సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయాల్లో నియమ నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు, సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని లేనియెడల అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని కోరారు, ప్రధానంగా బక్రీదు పండుగ సందర్భంగా పశువులు రవాణా విషయాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, చట్ట విరుద్ధంగా ఆవులు దూడలను రవాణా చేసే వారిపై చెక్పోస్టుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు, జంతువుల అక్రమ రవాణా గోవాలో విషయాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు, ఎక్కడైనా ప్రశాంతంగా పండగలు జరుపుకునే ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలన్నారు, పోలీసులు నిబంధనలు ఎవరు అధికమించడం కేసును నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీ నిర్వహించి ంచి ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేయాలన్నారు, అక్రమ రవాణా నియంత్రించడానికి నిఘా నిరంతరం విభాగం దృష్టి పెట్టాలన్నారు, ఈ సందర్భంగా సరిహద్దు చెక్పోస్ట్ లో భాగంగా పాలడుగు, (వైరా)బస్వాపురం (కొనిజర్ల) క్రాస్ రోడ్, (కల్లూరు)హనుమాన్ తండా, (ఖమ్మం రూరల్) వెంకటగిరి క్రాస్ రోడ్,(పాలేరు) సుప్లేడు క్రాస్ రోడ్ సింగరేణి పల్లి ప్లాజా, వల్లబి ప్రాంతాల్లో ఈ చెక్ పోస్టు పనిచేస్తాయని వివరించారు, ఇదిలా ఉండగా జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా శాంతి భద్రతల విభాగం అదనపు డిప్యూటీ కమిషనర్ జి ప్రసాదరావు వివిధ చెక్పోస్టను తనిఖీ చేశారు.




# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

**-నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్,కార్యనిర్వాహక అధ్యక్షులు దీపక్ చౌదరి**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :



రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ నేతలతో జై భీం జై బాపు జై సంవిధాన్ పై 2వ పట్టణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రోగ్రామ్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయా డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులకు సూచించారు.కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని ప్రజలకు వివరించాలన్నారు.బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగ బద్ధ సంస్థలను ఎలా నిర్వీర్యం చేస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. కరపత్రాల రూపంలో గోడపత్రిక రూపంలో జై భీం, జై బాపు, జై సంవిధాన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిద్దుకురి వెంకటేశ్వర్లు, పైడిపల్లి రోహిణి , సత్యనారాయణ ,రాపర్తి శరత్ ,13 డివిజన్లో అధ్యక్షులు పోటీ చేసినటువంటి అభ్యర్థులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య , సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బండి మాధవరం ఏలూరు రవికుమార్ , జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటిముక్కల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖ ఏడి పై చర్యలు తీసుకోవాలి

**-పందిళ్ళపల్లి సొసైటీలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలి**
**-అర్హులైన సభ్యులకు వెంటనే సభ్యత్వాలు ఇవ్వాలి**
**-విలేకరుల సమావేశంలో బాధితులు**

ఖమ్మం, మే 16, ప్రభాత వార్త :



ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి పెద్దచెరువు మత్స్య సహకార సొసైటీలో గత 12 ఏండ్లుగా జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, వారసత్వ సభ్యత్వం పేరుతో వసూళ్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు సింగారపు వీరభద్రం, సింగారపు వీరమల్లు ,లింగం సైదులు డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పందిళ్ళపల్లి పెద్దచెరువు మత్స్య సహకార సొసైటీలో సుమారు 149 మంది సభ్యులు ఉన్నారని, ఈ సొసైటీ లో సుమారు 48 మంది తండ్రులు చనిపోతే వారసత్వంగా వారి కొడుకులకు సభ్యత్వం ఇవ్వాల్సి ఉందని, సభ్యత్వాల పేరుతో ఒక్కొక్క వ్యక్తి నుంచి రూ. 6వేల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి సభ్యత్వం ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. సొసైటీ లో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. మత్స్యశాఖ ఏడి కి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సభ్యుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం జరిగిందని, ఏడి పేరుతో సభ్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం, సభ్యులకు ఇంతకాలం గడిచిన కూడా సభ్యత్వాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 12 ఏళ్లుగా కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని ఇట్టి విషయమై మత్స్య శాఖ ఏడికి మూడుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని, కలెక్టర్ ఆదేశాలు కూడా మత్స్యశాఖ ఏడి బేఖాతర్ చేస్తున్నారని ఆరోపించారు. వారసత్వ సభ్యత్వం పేరుతో అదేవిధంగా కొత్త సభ్యుల పేరుతో 50 మంది వద్ద నుంచి మత్స్యశాఖ ఏడి పేరుతో ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై అదేవిధంగా దానికి సహకారంగా ఉన్న ఏడి పై తీసుకోవాలని , వారసత్వ సభ్యులకు వెంటనే సభ్యత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కులం వర్గం నిర్మూలన లక్ష్యం కోసం పనిచేసిన నేత మారోజు

**-మారోజు వీరన్న వర్ధంతి ఘనంగా నిర్వహించిన బీసీ సంఘాలు**

ఖమ్మం మే 16, ప్రభాత వార్త:



భారతదేశంలో కుల వర్గ నిర్మూలనే లక్ష్యం గా పనిచేసిన నేత మారోజు వీరన్న అని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్ పేర్కొన్నారు. కులవర్గ నిర్మాణ కోసం దశాబ్దాలుగా పోరాడిన మహా యోధుడు సిద్ధాంతకర్త మారోజు వీరన్న వర్ధంతిని ఖమ్మం పూలే ప్రాంగణంలో శుక్రవారం జరిగింది. ఈ వర్ధంతి సభకు సంఘాల బీసీ సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెరుగు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ .. కారల్ మార్క్స రాసిన కమ్యూనిజం సిద్ధాంతానికి వర్గ పోరాటాలు ఎంత అవసరమో భారతదేశంలో కుల నిర్మూలనకు కులవర్గ పోరాటాలు అంతే అవసరమని అన్నారు. కులవర్గ పోరాటాల జెమిలి పోరాటాలు ముందుకు తీసుకెళ్లాలని మారోజు వీరన్న భావించాడని గుర్తు చేశారు. ఈ వర్ధంతి సభలో జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి నరేందర్, తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు నందిగామ జానీ . మందుల వెంకన్న, తెల్లగమల్ల శీను, జమ్మి వీరబాబు తురక నాగేశ్వరరావు చేకూరి చైతన్య, తీగల రాము, సేవాలాల్ సేన నాయకులు రాజ్ కుమార్ నాయక్, రామ్మూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సీ 1982-1987 నేలకొండపల్లి బ్యాచ్ గెట్ టూ గెథెర్ విజయవంతం

**-డిగ్రీ 1993-1996 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం**
**-పాల్గొన్న మార్కెట్ ఛైర్మన్ హనుమంతరావు, ఈటీవీ ప్రభాకర్**

రఘునాధపాలెం మే 16 ప్రభాతవార్త :





రఘునాధపాలెం మండలం వి.వెంకట పాలెంలో జరిగిన ఎస్సార్ అండ్ బీజేఎన్ఆర్ డిగ్రీ కళాశాల 1993 -96 డిగ్రీ హెచ్పీపీ, హెచ్ఈపీ, ఈపీపీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వారంతా 30 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. డిగ్రీలో తమకు నేర్పిన గురువులతో ఆత్మీయ పలకరింపులతో ఘనంగా సన్మానించారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థి అయిన సినీ హీరో ప్రభాకర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల యూనియన్కు ఒక గది నిర్మాణానికి వితరణ చేశారు. ఈ సందర్భంగా కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆడి పాడి ఆనందంలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామచంద్ర రావు, లెక్చరర్స్ విద్యాసాగర్, వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర రావు, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యారగర్ల హనుమంత రావు , కామేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, కెమెరా వీడియో గ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకట్,సినీ హీరో ప్రభాకర్, శేఖర్, సిరాజ్ , కవిరాజు,జర్నలిస్ట్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిన్ని సత్యనారాయణ ,వీర స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**- మణుగూరులో ఇందిరమ్మ మోడల్‌హౌజ్‌ను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, మే16 :**

ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ మోడల్‌హౌజ్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన పేదలకు అందజేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభమై బేస్‌మెట్‌వరకు పూర్తైనట్లు ఇందుకు లబ్ధిదారుల ఖాతాల్లో రూ.1లక్ష రాష్ట్రప్రభుత్వం జమచేసినట్లు తెలిపారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహాశీల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాసరావు, హౌజింగ్‌శాఖ ఏఈ సత్యనారాయణ, మిషన్‌భగీరథ డీఈ బ్రహ్మదేవ్, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏఈ రామారావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, సౌజన్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం

**- మణుగూరులో సీసీరోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



**మణుగూరు, ప్రభాతవార్త, మే16 :**

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీబొమ్మసెంటర్, ఆదర్శనగర్ గ్రామాల్లో రూ.27లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీరోడ్లకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం రూ.20కోట్లు ఇచ్చిందని, అన్నిరకాల పనులకు శంకుస్థాపనలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పనులను త్వరగా పూర్తిచేయాలని, అన్ని పనులను మున్సిపల్ అధికారులు నాణ్యతతో త్వరితగతిన పూర్తైయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మణుగూరు పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్ నందు రూ.3కోట్లతో, శివలింగాపురంలో మరో రూ.3కోట్లతో నూతనంగా వాటర్‌ట్యాంకులు నిర్మించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాద్, ఏఈ సత్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, కూచిపూడి బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపీ ఆపరేటర్లకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఈపీ ఆపరేటర్ల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే16 :**



ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల ఉత్తర్వులు అందజేయాలని, ఇతర గ్రేడుల ఖాళీలు భర్తీకి చర్యలు చేపట్టాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు ఎస్డీ నాసర్‌పాష, రమేష్, అనిల్, సంతోష్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే16 :**



లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా ఎక్కువ సామర్థ్యంగల ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేసినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంతో పాటు మున్సిపాలిటీలోని శ్రీశ్రీనగర్, అంబేద్కర్ సెంటర్, భగత్‌సింగ్‌నగర్ గ్రామాల్లో నూతనంగా రూ.25లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభించి మాట్లాడారు. లోవోల్టేజీ సమస్య వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రాగానే సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేకచొరవ తీసుకొని 4నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ కె.జీవన్‌కుమార్, మణుగూరు ఏడీఈ ఇన్‌చార్జి ఉమారావు, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, సౌజన్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, మే16 :**



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలోని అన్ని ఉపకేంద్రాల్లో శుక్రవారం జాతీయడెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. ప్రతిసంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**




**మణుగూరు, ప్రభాతవార్త, మే 16 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హైస్కూల్‌లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకట్ కోరారు. ఆయన శుక్రవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభగడువు కొద్దిరోజుల్లోనే ఉందని, ఆలస్యంకాకుండా వెంటనే ఖాళీగాఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా బ్రాంచి నాయకులు ఇజ్రాయిల్, రామాచారి, పవన్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న గ్రామస్తులు

**- దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం**



**పినపాక ప్రభాత వార్త, మే 16:**

మండల పరిధిలోని గోపాలరావుపేట గ్రామానికి చెందిన పిట్టల లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందినది.గతంలో తహసీల్దార్ కార్యాలయంలో మజ్కూర్ గా పని చేసిన లక్ష్మి తోగ్గూడెం పంచాయతీలో తన సేవలు అందించింది.దురదృష్ట వశత్తు కుటుంబ పెద్దలు ఒక్కొక్కరిగా సంవత్సర కాలంలో మరణించారు.అయినా వారిని కోల్పోయి అనాథగా మిగిలిన తాను బాధను తట్టుకోలేక కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం చనిపోయింది.ఎవరూ లేని లక్ష్మి దహనసంస్కారాలకు సహాయాలు అందించాలనుకున్న గ్రామానికి చెందిన పెద్దలు మానవత్వం చాటుకుంటూ మేమున్నాం అంటూ ముందుకు వచ్చిన యువత,గ్రామపెద్దలు కలిసి13,300 రూపాయలు వసులు చేసి దహన సంస్కారాల నిమిత్తం ఊడుగుల ఐలయ్య చేతులమీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కూనారపు సత్యనారాయణ, సూర నరసింహారావు, ఊడుగుల రామచంద్రు,మాజీ ఎంపీటీసీ చింతపంటి సత్యం,కొంపెల్లి సంతోష్,గాడుదుల దిలీప్ కుమార్,రేసు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె జూలై 9కి, వాయిదా

**ఇల్లెందు అర్బన్ ప్రభాతవార్త:**

ఈనెల 20న జరగవలసిన జాతీయ సమ్మె జులై 9 కి మార్పు చేయడం జరిగిందని టీయుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎల్లన్న స్మారక భవన్లో టియుసిఐ ఇల్లందు ఏరియా అనుబంధ సంఘాల కమిటీ సమావేశం పాయం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని వారు మాట్లాడుతూ ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు ఈనెల 20న జరగవలసిన సార్వత్రిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ జులై 9 కి జాతీయ కార్మిక సంఘాలు మార్పు చేయడం జరిగిందని ఈ మార్పును కార్మిక వర్గం అర్థం చేసుకొని జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఏరియా కమిటీ నాయకులు కూనూరి వీరన్న, సీతారాములు, రఘు నరేష్, కుమార్, మహేష్, బోయపొత్తుల వెంకన్న రఫీ రాజమ్మ మోటం సంపత్ చంద్రమోళి సదా తోకల రవి సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.





# 4 ఇంక్లైన్ పల్లె క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**- సమస్యల పరిష్కారానికి హామీ**

**రుద్రంపూర్, మే 16 – ప్రభాతవార్త:**



భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం 4ఇంక్లైన్ గ్రామపంచాయతీలోని పల్లె క్రీడా ప్రాంగణంలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ వారి బృందంతో కలిసి 4ఇంక్లైన్ గ్రౌండ్ ను పరిశీలించారు. ఇళ్లలో నుండి డ్రైనేజీ వాటర్ నేరుగా గ్రౌండ్ లోకి రావడం వల్ల ఇబ్బందిగా ఉందని స్థానిక యువత ఆయన ద్రుష్టికి తీసుకువచ్చారు. 50 సంవత్సరాలు పైగా చరిత్ర ఉన్న గ్రౌండ్ ఇప్పుడు వాడుకునేందుకు తీవ్ర ఇబ్బందిగా ఉందని గ్రామ యువకులు చేసిన విజ్ఞప్తి మేరకు సమస్యలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే డ్రైనేజీ సమస్య క్లియర్ చేసి గ్రౌండ్ కి కావాల్సిన మరిన్ని వసతులు ఏర్పాటుచేసేందుకు చీకటి కార్తీక్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ యువత ఐవైసీ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, అసెంబ్లీ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి లను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పల్లి ప్రణయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ లు, కసనబోయిన రామ్మూర్తి, తాటి పవన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతడుపుల శివ ఉపాధ్యక్షుడు మాలోత్ శివ, గుంటి కుమారస్వామి మరియు కొత్తగూడెం టౌన్ వైస్ ప్రెసిడెంట్ సాయి ప్రకాష్, 4ఇంక్లైన్ గ్రామపంచాయతీ యువజన కాంగ్రెస్ నాయకులు మారేపల్లి రాకేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దినేష్ గౌడ్, భూక్యా శంకర్ మరియు 4ఇంక్లైన్ యూత్ తానంగి ప్రవీణ్, వజ్రపు శ్రీకాంత్, అజిత్, శ్రీను, కాదశి ఉదయ్, మహేష్, గోపాల్, చరణ్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పార్లమెంట్ పరిధిలోని విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీ కావ్య

***ప్రభాతవార్త, హనుమకొండ విద్యా విభాగం మే 16:***

వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాల అమలుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ.... సమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, వంటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమైన విద్యా పథకాల అమలుపై అధికారుల నుండి వివరాలు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, టాయిలెట్లు, తాగునీరు, డిజిటల్ తరగతి గదులు, మరియు లైబ్రరీల ఏర్పాట్లపై సమీక్షి ంచారు. విద్యార్థుల హాజరు శాతం, మరియు డ్రాప్ఔట్ సమస్యలపై చర్చించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యా పథకాల అమలులో పారదర్శకత మరియు సమర్థత పెంచాలని ఈ సందర్భంగా ఎంపీ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి స్థానికంగా ఏర్పడిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు మరింత ప్రభావవంతంగా పనిచేయాలన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్కు మూలస్తంభంగా మారే కార్యక్రమం కావడంతో, ప్రతి ఒక్క విద్యా పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని కడియం కావ్య అన్నారు.ఈ సమావేశంలో జిల్లాల విద్యాశాఖ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఏడిస్ ఈజిప్టె దోమ కాటు పెను ప్రమాదం

**ఇల్లందు టౌన్, మే 16, ప్రభాతవార్త:**



ఏడిస్ ఈజిప్టె దోమ చిన్నదే కానీ దాని కాటు పెను ప్రమాదమని వైద్యాధికారి డాక్టర్ మురళి కృష్ణ పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిల్వ ఉన్న మంచినీటిలో వృద్ధి చెంది పెరిగే ఈ ఏడిస్ దోమ డెంగ్యూ వైరస్ ఉన్న వ్యక్తులను కుట్టి ఆరోగ్యవంతులను కుట్టడం ద్వారా ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందని తెలిపారు. తలనొప్పి, అధిక జ్వరం, కండరాలు కీళ్ల నొప్పులు, కంటి వెనకాల నొప్పి, వాంతులు వికారం, నీరసం చర్మంపై దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. పై లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ కొరకు చేసే ఎలిసా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవాలని, వ్యాధి తీవ్రత అధికం అయితే శరీరంలో ప్లేట్ లెట్ల సంఖ్య పడిపోయి అంతర్గత రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చని పేర్కొన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధి రాకుండా ఉండడానికి అన్ని రకాల నివారణ చర్యలు ప్రజలు స్వచ్ఛందంగా తీసుకోవాలని కోరారు. దోమ పెరగడానికి అవకాశం ఉన్న ఇంటి లోపల, ఇంటి చుట్టూ ఉన్న నీటి నిల్వలు నిరంతరం తొలగించాలని, ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మురికి కాల్వల్లో చెత్తా, చెదారం వేయడం ద్వారా నీటి నిల్వలు పెరిగి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఈ వ్యాధిపై ఇంటిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి దోమ తెరలు వాడడం దోమ రసాయనాలను వాడడం కిటికీలకు తలుపులకు దోమ జాలీలను అమర్చుకోవడం, నిండుగా బట్టలు ధరించడం చేయాలని, అలాగే వైద్య సిబ్బందికి సహకరించి వారు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, హెల్త్ ఎడికేటర్ పరింగిని, ఎస్టిఎస్ శంకర్, ఎల్టి రాజేష్, ఏఎన్ యం, ఆశా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు

**కామేపల్లి, మే 16 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీలను శుక్రవారం లెక్కించారు. భద్రాచలం దేవాదాయ శాఖ విభాగం పరిశీలకులు ఈ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కార్యనిర్వ హణ అధికారి నల్లమోతు శేషయ్య సమ క్షంలో హుండీలను లెక్కించారు.రూ.28,809 రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బాచిమంచి పుల్లయ్య శర్మ, జూనియర్ అసిస్టెంట్ బి. వర ప్రసాద్, సిబ్బంది,భక్తులు తోటకూరి సత్యమయ్య, యం. శ్రీనివాసరావు, జీ.శంకరయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సాగు ఖర్చు తగ్గించుకొని అధిక లాభాలు పొందాలి





**అశ్వారావుపేట రూరల్, మే 16 ప్రభాతవార్త:**

రైతులు సాగు ఖర్చుతగ్గించుకొని అధిక లాభాలు పొందాలని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. శుక్రవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో, వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట శాస్త్రవేత్తలు స్రవంతి, శ్రీలతలు అసుపాకలో జరిగిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. యూరియా అధిక మోతాదులో వాడకూడదని దాని వలన సాగు ఖర్చు పెరగటమే కాకుండా భూమిలో ఉన్న సూక్ష్మ జీవుల సంఖ్య కూడా తగ్గిపోతుంని తెలిపారు. అలాగే అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. అన్నదాతలు సుస్థిర ఆదాయాన్ని పొందటానికి పంటమార్పిడిని అవలంభించాలని, అలాగే సమగ్ర సశ్యరక్షణ చర్యలు చేపట్టి పురుగు మందుల వాడకం తగ్గించాలని లేని పక్షంలో పురుగుమందుల అవశేషాలు ఆహారాన్ని విషతుల్యం చేసి మానవాళి ఆరోగ్యాన్ని ప్షినింప చేస్తుందని అన్నారు. నీటికుంటలు, ఇంకుడు గుంతలు నిర్మించుకొని నీటి విలువ సమ్మర్థ్యాన్ని పెంచుకోవాలని, చెట్లను పెంచుకోని వాతావరణ కాలుష్యాన్ని, నెల కోతను తగ్గించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీంద్ర రావు, సతీష్, పశువుల డాక్టర్ స్వప్న, పంచాయతీసెక్రటరీ మోతిలాల్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు పాటించాలి

**అశ్వారావుపేట అర్బన్, మే 16 ప్రభాతవార్త:**



ఇంటి ఆవరణలో నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు పాటించాలని వినాయకపురం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రామ్‌దాస్ పేర్కొన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో శుక్రవారం డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా అనేక మంది ప్రజలు డెంగీ వ్యాధి బారిన పడి చాలా రకాల ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. అందువల్ల ముందస్తుగా డెంగీపై ప్రజలకు అవగాహన కొరకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతీ ఇంట్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, ప్రతీ మంగళ శుక్ర వారాల్లో డ్రైడే పాటించాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి అనారోగ్యం వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారిని సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుఓ వెంకటేశ్వరరావు, డిపిఎంఓ మోహన్, హెచ్‌వి దుర్గమ్మ, బేబీ, ఎఎన్‌ఎంలు, హెచ్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్



**కారేపల్లి మే 16 ప్రభాతవార్త :**

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో శుక్రవారం అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ పై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్ల కార్యదర్శి మాట్లాడుతూమతోన్మాద కేంద్ర ప్రభుత్వం బీజేపీ రైతు కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఢిల్లీ రైతాంగానికి లిఖితపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎం ఎస్ పి ట్టుబాటు ధర చట్టం స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. ప్రైవేటీకరణను నిలిపివేయాలని వివిధ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం అన్ని వర్గాల ట్రేడ్ యూనియన్స్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20 తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత బందులో కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ యువజన సకల జనులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ కోయిల శ్రీనివాస్ కావేటి నాగేశ్వరరావు కుర్ర శ్రీను గడ్డం వెంకన్న బీవీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**దమ్మపేట రూరల్, మే 15 ప్రభాతవార్త :**




రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని బాలరాజు గూడెం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరు ముఖ్యాంశాలను శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. పొలం సాగులో ఖర్చు తగ్గించుకునే విధానం, సాగులో మెలకువలు, మోతాదుకు మించి వాడే రసాయన ఎరువులు విషంతో సమానమని, వర్షాధారంగా పండించే పంటలు పండించేటప్పుడు అధికారుల సలహాలు తీసుకోవాలని అన్నారు. జాతీయ స్థాయిలో భూగర్భ జలాలు అతి తక్కువ ఉన్న మండలం దమ్మపేట ఒకటి తెలియజేశారు. సబ్సిడీలు, మునగ సాగు, వివిధ పథకాల గురించి రైతులకు వివరించారు. రైతులతో కలిసి పనిచేసి వ్యవసాయ అభివృద్ధి సాధించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మన్నారు. వ్యవసాయ కళాశాల రైతులకు అందుబాటులో ఉంటుందని రైతాంగానికి సేవ చేస్తుందని తెలిపారు. రైతులు ఎప్పుడూ అధికారుల మీద ఆధార పడకుండా విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన ఖి వ్యవసాయం దిక్సూచిఖి ని చదివి తెలుసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పావని, డాక్టర్ కృష్ణ తేజ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ రవికుమార్, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ సారప్ప తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముచ్చర్ల మాజీ సర్పంచ్ లూసీ

**కామేపల్లి, మే 16 ప్రభాతవార్త:**



సూర్య తండ గ్రామంలో ఆంగోత్ అమ్మి లచ్చు కుమారుడు వివాహ వేడుకలో కామేపల్లి మండలం ముచ్చర్ల మాజీ స ర్పంచ్, బిఆర్ఎస్ మండల నాయకురా లు జాటోత్ జాయ్ లూసీ శుక్రవారం హాజ రై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వేసవి శిక్షణ శిబిరంలో చిత్రకళాపోటీలు

**అశ్వారావుపేట టౌన్, మే 16 ప్రభాతవార్త:**



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో విద్యార్థులకు శుక్రవారం చిత్రకళా పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఆధ్వర్యంలో శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు పెన్సిల్ ఆర్ట్, కలర్ ఆర్ట్ విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శిబిరం ముగింపు ఉత్సవంలో బహుమతులను అందించనున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి రాజు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిరిడి సాయినాథుని సన్నిధిలో ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, మే 16 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శిరిడి సాయినాథున్ని శుక్రవారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా మహారాష్ట్రలోని శిరిడి వెళ్ళిన ఎమ్మెల్యే జారె సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యం, అభివృద్ధి కోసం బాబా దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అంతే కాకుండా మన ప్రాంత ప్రజలంతా సుఖంగా, ఆరోగ్యంగా ఉండాలని, ప్రతీ ఒక్కరికి మంచి జరగాలని సాయినాథున్ని ప్రార్థించినట్లు, ఆయన ఆశీస్సులు, దీవెనలతో ప్రజా సేవలో మరింత ముందుకు వెళ్తానని జారె పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలి

- గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలు ఎవరు కావద్దు
- మీ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు
- మీ కుటుంబాలకు దూరం కావద్దు
- మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్‌లకు సహకరించాలి

**వైరా ఎస్సై పి.రామారావు**



వైరా,మే16,ప్రభాతవార్త: యువత గంజాయి, ఇతర పత్తు పదార్ధాలకు అలవాటు పడి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవ్దని వైరా ఎస్సై వి.రామారావు యువతకు సూచించారు. గురువారం ఎస్సై రామారావు మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యుల్లో లేదా బంధువుల్లో స్నేహితుల్లో ఎవరైనా మత్తు పదార్ధాలకు అలవాటు అయినట్లయితే అలాంటి వారి వివరాలను పోలీసులకు అందించాలని ఆయన సూచించారు. గంజాయి పెంచిన, ఇతర నిషేదిత మతునత పదార్థాలు పెంచిన, రవాణా చేసిన అలాంటి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిర్మూలన కోసం ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. యువత గంజాయికి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకుంటుందని మత్తుకు అలవాటు కావడంతో జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు కుటుంబ సభ్యులు మానసిక క్షోభకు గురవుతున్నారని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, గంజాయి రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తెలియని వ్యక్తులు మీకు ఏమైనా పట్టుకోమని ఇస్తే వాటిని పట్టుకోవద్దని ఎస్సై రామారావు సూచించారు.

# వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ట్రైసైకిల్ అందజేత

**వైరా,మే16,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొమ్మిశెట్టి శ్రీధర్, పుష్పావతి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు దివ్యాంగురాలికి ట్రైసైకిల్ విద్యార్థినికి సైకిల్‌ను లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ పేదలను, నిరుపేదలను, అభాగ్యులను ఆదుకోవడంలో స్వచ్ఛంద సేవలు ముందుకు రావాలని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాలుగా ఎంతోమంది పేదలను ఆదుకున్న చరిత్ర లయన్స్‌క్లబ్‌కు ఉందని అన్నారు. పేదలను ఆదుకున్నప్పుడే మానవ జీవితం సార్థకం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి దంపతులు లయన్స్‌క్లబ్ సభ్యుల మధ్య కేక్ కటింగ్ చేశారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో ఇరువురి దంపతులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి



రమేష్,కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు, ఏడునూతల బుచ్చిరామారావు, క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు, గద్దె నీరజ, మిట్టపల్లి సత్యంబాబు, కొల్లా రాంబాబు, తాటికొండ రాము, గజానన కమిటీ అధ్యక్షులు ఊరుకొండ శ్రీనివాసరావు, ముళ్ళపాటి రంగారావు, విలిసెట్టి నర్సింహారావు, నాళ్ళ గంగాధర్‌రావు, గోపిశెట్టి నర్సింహారావు, కుటుంబ సభ్యులు కాటేపల్లి ఉపేందర్‌రావు, విజయ, వసంత తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవి దుక్కులతోనే లాభసాటి దిగుబడులు.. ఏవో బాలాజీ

**కొణిజర్ల మే 16 ప్రభాతవార్త:**

వేసవి దుక్కుల వలన భూమి భౌతిక రూపం మారి రైతుకు లాప్సాట దిగుబడి వస్తుందని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి బాలాజీ అన్నారు. శుక్రవారం తీగల బంజర గ్రామంలో రైతుల వేసవి దుక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ పంట కాలం పూర్తి అయిన తరువాత పంట అవశేషాలు తగల బెట్టకుండా భీమిలో కలయ దున్నటం వలన ఎండా కాలం లో వచ్చే చెదురు మందురు వర్షాలకు పంట అవశేషాలు, మరియు వరి కొయ్యలు భూమిలో కలయ దున్నటం వలన మట్టిలో కుళ్ళి పోయి సేంద్రియ పదార్థాం పెరుగుతుంది దీని వలన వచ్చే వానా కాలం వేసే పట్టలకు సేంద్రియ పదార్థం ఎక్కువ ఉంటే మీరు వేసిన ఎరువులు వృధా కావు, భూమి పైపొరాల్లో వున్న మనకు ఉపయోగ పడే సూక్ష్మ జీవులు మనం వేసిన ఎరువులను మొక్క వేరు దెగ్గరకు తీసుకొని పోతాయి దీని వలన పంట వేపుగా పెరిగి దిగుబడి పెరుగుతుంది పెట్టుబడి తగ్గుతుంది, చీడ పిడలు తగ్గుతాయి ఇంకా వేసవి దుక్కల వలన లాభాలు..వేసవి దుక్కులను వాలకి అడ్డంగా దున్నలి దీని వలన నీటిని నిలవా చేసుకొనే సామర్థం పెరుగుతుంది వర్షాభావ పరిస్థితి వచ్చిన అప్పుడు వేసవి గుక్కులు చేసుకున్న పొలం బెట్టకు రావని, భూమి గుల్ల భారుతుంది కావునా విత్తన మొలక శాంతం పెరుగుతుందని, వేసవి దుక్కల వలన గత పంటలో వున్న చీడ





పిడల లార్వాలు, వాటి కొసస్థ దసలు భూమి లోపల వున్నవి బయట పడతాయి, అప్పుడు పక్షులు వాటిని వేరుకొని తింటాయి మరియు ఎండ్డకి చనిపోతాయని, కలుపు మొక్కల దుంపలు, గడ్డలు బయట పడటం వలన ఎండకు అవి మొలకత్తే స్వభావం కోల్పోతాయని, ప్రతి రైతు రెండు సంవత్సరాలకు ఒకసారి తప్పక వేసవి దుక్కులు చేసుకోవాలి, దీని వలన భూమి ఆరోగ్యంగా ఉంటుంది, పంట దిగుబడి పెరుగుతుందని,నత్రజని ఎరువులు వాడకం తగ్గి, పెట్టుబడి 40 తగ్గుతుందిని ఇట్టి సూచనలు రైతులు పాటించి అధిక దిగులు సాధించుకోవాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిని సీఎం రేవంత్‌రెడ్డి - ఐద్వా

**కారేపల్లి మే 16 ప్రభాతవార్త:**



విదేశీ మహిళల మెప్పుకోసం సీఎం రేవంత్‌రెడ్డి స్వరాష్ట్ర మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి విమర్శించారు. శుక్రవారం కారేపల్లిలో జరిగిన ఐద్వా మండలకమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అందగత్తెల పోటీదారులు గుడిలోకి వెళ్ళటానికి రాష్ట్ర మహిళలచేత కాళ్లు కడిగించటం, కాళ్లు తుడిపించటం అవివేకమన్నారు. ఎక్కడ లేని కాళ్లు కడిగించే సంప్రదాయాన్ని తమ మెప్పుకోసం చేయించారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళాకు వచ్చిందన్న ముఖ్యమంత్రి ప్రపంచసుందరి పోటీలు అట్టహాసంగా చేయటానికి ఎక్కడినుంచి నిధులు వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల అందాన్ని అంగడి సరుకుగా మార్చిన పెట్టుబడిదారి వర్గానికి సీఎం వత్తాసు పలుకుతూ భారతీయ సాంస్కృతిని మహిళలను కించపరస్తున్నారన్నారు. రాష్ట్ర మహిళలకు సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఐద్వా నాయకురాళ్లు సూరబాక ధనమ్మ, కరపటి రాంబాయి, వరలక్ష్మి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పచ్చని చెట్లే మెరుగైన జీవన ప్రగతికి మనిహారం: ఎంపీడీఓ రోజా రాణి

- విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు..

**కొణిజర్ల మే 16 ప్రభాతవార్త :**



పచ్చని చెట్లే మెరుగైన పర్యావరణ జీవన ప్రగతికి మనిహారం అని అందుకు ప్రజలందరూ కృషి చేయాలని స్థానిక కొణిజర్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి రోజా రాణి అన్నారు. చిన్నగోపతి, అమ్మపాలెం ప్రధాన రహదారి ప్రక్కన నాటిన హరితహారం మొక్కలు కాలిపోయిన చెట్ల ఘటనపై శుక్రవారం వెలువడిన హరితహారానికే ప్రాణ హాని అనే వార్త ఖధనానికి స్థానిక ఎంపీడీఓ రోజా రాణి స్పందించి, కాలిపోయిన హరితహారం చెట్లుకి గల కారకులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక చిన్నగోపతి గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించగా, వారు రైతుని గుర్తించి నోటీసు ఇవ్వగా, తిరిగి రైతు పొరపాటు జరిగిందని చెప్పి కాలిన ఒక్కో చెట్టుకు నాలుగు మొక్కలు నాటే విధంగా లిఖిత పూర్వకమైన హామీ ఇచ్చినాడని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పచ్చని చెట్లే మెరుగైన జీవన ప్రగతికి మణిహారమని,కాలుష్యాన్ని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు భాధ్యతగా చెట్లు నాటి, పెంచి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరి, ప్రజలెవరైనా తమ స్వలాభం కోసం చెట్లను నరికి, కాల్చి పర్యావరణానికి విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలపడంతో పాటు గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

## ఏసిపి మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్

**కామేపల్లి, మే 16 ప్రభాతవార్త:**

మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరె క్టర్ మేకల మల్లి బాబు యాద వ్ శుక్రవారం వివిధ కార్యక్రమా ల్లో పాల్గొన్నారు.కామేపల్లి మండలం రుక్కితండా గ్రామా నికి చెందిన బానోత్ రాజు నాయక్ రాణి ల కూతురు సరిత భోగేశ్వరరావు ( శివకుమార్ ) ల వివాహ కార్యక్రమానికి సంబంధించి జరిగిన ప్రధానం కార్యక్రమంలో పాల్గొని తదనంతరం పండితా పురం గ్రామానికి చెందిన ఏసిపి బానోత్ నందిరాం ( ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఏసీపీగా పనిచేయుచున్నారు ) మాతృ మూర్తి బానోతు చిట్యాలి (90) ఇటీవల అనారోగ్య కారణాల తో మరణించడం వలన జరి గిన దశదిన కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.ఏసీపీతోపాటు వారి సోదరులు బానోత్ శ్రీను, బానోతు రాములు, బానోత్ లచ్చిరాం కుటుంబాలను పరా మర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు బానోత్ నరసింహ నాయక్, మేకపోతు ల మహేష్, మేకల మల్లికార్జు న్, ధరావత్ పాండ్యా, బానోతు భీముడు, శీలం పుల్లయ్య పా టిబండ్ల ప్రసాద్, భూక్యా నా గేంద్రబాబు, బానోతు వీరనా గులు బానోతు ముత్తయ్య, బానోతు శ్రీను, బానోతు వీరన్న, దేరంగుల తిరపయ్య,రాయల నాగ శంకర్, గుగులోత్ రవి, ఉబ్బని సత్యం, ధాన్య, నాగా ర్జున, లకావత్ రాములు తదితరులు పాల్గొన్నారు.






# నకిలీ విత్తనాల బెడద లేకుండా చర్యలు తీసుకోండి...

- ఖరీఫ్ పంటకు రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడండి
- ఎరువుల షాపులన్ని తనిఖీలు చేయండి...
- వ్యవసాయ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే...



***సత్తుపల్లి మే 16 ప్రభాతవార్త :***

ఈ ఏడాది రాష్ట్రంలో ఋతుపవనాలు ముందుగానే వస్తాయని వర్షాలు మంచిగా కురుస్తాయని వాతావరణ శాఖ వారు సూచనలు అందిస్తున్న దృష్ట్యా నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి తో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పై విధంగా వివరించారు. రానున్న ఖరీఫ్ సీజన్ కు నకిలీ విత్తనాలు బెడద అనేది లేకుండా మంచి విత్తనాలను కొరత లేకుండా రైతులకు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. అలాగే నియోజకవర్గంలోని తరసు ఎరువులు షాపులు అన్ని తనిఖీలు చేపట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు ద్వారా రైతులు నష్టపోకుండా చూడాలని, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తోపాటు కఠిన శిక్షలు కూడా ఉంటాయని ఆమె ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం దిశగా పనిచేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని ఆమె అన్నారు. రైతన్నల సంక్షేమం కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లా సహాయ సహకారాలతో సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు. రైతు బీమా, రైతుబంధు, వరి పంట కింటాకు 500 రూపాయలు బోనస్, రైతన్నలకు 24 గంటల ఉచిత కరెంటు, రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తదితర ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు,భాగం నీరజ చౌదరి, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, రామ్మోహన్ రావు, ప్రసాద్ రాజు, తదితరులతో పాటు ఏఈవోలు సొసైటీ సీఈఓ లు వీరాస్వామి, వెంకటరత్నం, సతీష్, వెంకటేశ్వరావు, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు, అధికారులు అనధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# జంగాల కాలనీ వాసుల ఇచ్చిన హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే...

***సత్తుపల్లి మే 16 ప్రభాతవార్త :***

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగాల కాలనీకి చెందిన వారి దీర్ఘకాలిక సమస్యలను ఎన్నికల ముందు ఇంటింటికి తిరిగి వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి ఆనాడు వారికి ఇచ్చిన హామీలను నేడు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ముందుగా 80 విద్యుత్తు స్తంభాల కోసం 14, లక్షల 35 వేల రూపాయల విలువగల చెక్కును మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ కె నరసింహ ద్వారా విద్యుత్ శాఖ డి రాములకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ లా ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జంగాల కాలనీ వాసులతో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ఎన్నికల ముందు పై కాలనీ వాసులకు ఇచ్చిన వాగ్దానం మేరకు మాట తప్పకుండా వారి సమస్యలను ముందుగా విద్యుత్తు సమస్యను, అలాగే కాలనీలో ఇల్లు లేని నిరుపేదలకు 40 మందికి మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఎన్నికల ముందు కాలనీలో విద్యుత్ సమస్య,డ్రైనేజీ సమస్య, త్రాగునీరు,ఇళ్ల సమస్యలు, తదితర వాటి గురించి పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి ఆ కాలనీవాసులకు ఆ సమస్యలను దశలు వారీగా పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద వారికి హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ముందుగా విద్యుత్ సమస్యను పరిష్కరించి రెండోది



నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట నాగమణి దయానందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు జంగాల కాలనీ ప్రజల ఏళ్ల తరబడి సమస్యలను పరిష్కరిస్తున్నఅందుకు కాలనీ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఎలక్ట్రికల్ డి ఈ రాములు నాయక్, సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబుసత్తుపల్లి పట్టణం జవహర్ నగర్, జంగాల కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా రైతులకు సాగునీరు అందించండి...

- పాత ఎన్టీఆర్ కెనాల్ లింకు కాలువలు,
డిస్టిబూటర్స్ చానల్స్‌లను రిపేర్ చేయండి...
- నీటిపారుదుల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష..

***సత్తుపల్లి మే 16 ప్రభాతవార్త :***

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులసాగునీటి కోసం నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు ఆరు ప్యాకేజీల కింద 35 డిస్ట్రిబ్యూటర్స్ చానల్స్ ద్వారా 150 కిలోమీటర్ల పొడవున 20 కాలువల ఏర్పాటుకు దాదాపు 750 ఎకరాల భూమి అవసరం అని నీటిపారుదల శాఖ అధికారులు నివేదిక ప్రభుత్వానికి అందించారు. ఈ ప్రాంత రైతాంగం గతంలో ఎన్టీఆర్ కెనాల్కు, గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులకు భూములు ఇచ్చి మరలా ఇప్పుడు భూములు ఇవ్వాలంటే రైతులు ముందుకు రావడం లేదని, పాత ఎన్టీఆర్ కెనాల్ చానల్స్, డిస్ట్రిబ్యూటర్స్ చానెల్స్, రిపేర్లు చేస్తే ప్రభుత్వానికి కూడా దాదాపు200 కోట్ల రూపాయలు ఆధా కలిసి వస్తుందని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ మేరకు పైన తెలిపిన అంశంపై సత్తుపల్లి మండలంలోని గౌరిగూడెం, సిద్ధారం, ప్రాంతాల్లో సీతారాం ప్రాజెక్టు నుండి ఎన్టీఆర్ కెనాల్ ద్వారా లింకు కాలువల డిస్ట్రిబ్యూటర్ల చానల్స్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో శుక్రవారం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు, సూపరింటెంట్ ఇంజనీర్ వాసంతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి డిఇ మరియాన్న లతో కెనాల్ పనులు కాలువలను పరిశీలించటం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో



ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద మాట్లాడుతూ రైతులు భూములు ఇవ్వటానికి ముందుకు రాని కారణంగా, దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కారణంగా,పాత ఎన్టీఆర్ కెనాల్ చానల్స్ పాత డిస్ట్రిబ్యూటర్స్ చానల్స్ ను మరమ్మత్తులు చేపట్టే విధంగా అంచనాలు తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ విధంగా చేసినట్లయితే ప్రభుత్వానికి కూడా దాదాపూ 200 కోట్ల రూపాయలు ఆదాయం కలిసొస్తుందని తద్వారా రైతాంగానికి సాగునీరు అందించిన వారం అవుతాం అని నీటిపారుదల శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు సమావేశానికి హాజరైన పై ఇంజనీరింగ్ శాఖ అధికారులు అంచనాలు తయారు చేసి ప్రభుత్వం దృష్టికి నివేదిక అందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, నేరజా చౌదరి, మాజీ సర్పంచి మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు గాదే చెన్నారావు, ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, దొడ్డ శ్రీనివాసరావు అధికారులు అనధికారులు హాజరైన వారు ఉన్నారు.

# చెరువును ఆక్రమించారంటు ఫిర్యాదు..




***పెనుబల్లి, మే 16, ప్రభాతవార్త:***

చెరువు లోతట్టున ఉన్న భూమిని కొంతమంది ఆక్రమించారంటు రైతులు తహాశీల్దార్ కు పిర్యాదు చేశారు. పెనుబల్లి మండలం చౌడారం గ్రామం లో ఉన్న రేగుల కుంట చెరువు అక్రమణకు గురి అవ్వడంతో నీటి నిల్వ సామర్థం తగ్గి వర్షాకాలం లో చెరువు అలుగు నుండి నీరు వృధాగా పోతుందని రైతులు ఫిర్యాదు చేశారు. చెరువును ఆక్రమించిన వారు ఉపాధి హామీ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని దాని వల్ల చెరువు కట్ట పక్కనే పనులు చేయడం వల్ల కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని ఇరిగేషన్ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని వెంటనే చర్యలు తీసుకుని న్యాయం చేయాలనీ తహాశీల్దార్ రమేష్ కు రైతులు పిర్యాదు చేశారు.

# దేవరపల్లిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ కల్లూరు యూత్ అధ్యక్షులు



***కల్లూరు, మే 16, ప్రభాతవార్త:***

కల్లూరు మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ ఇటీవల హైదరాబాద్ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడిన పట్టాభిరామ్ హైదరాబాద్ లో గల ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స అనంతరం తిరిగి ఇంటికి చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం కల్లూరు మండల అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ పట్టాభి రామ్ నీ తన నివాస గృహము అయిన లింగాల గ్రామానికి బిఆర్ఎస్ కల్లూరు మండల ముఖ్య నాయకులతో చేరుకుని పట్టాభిరామ్ ను రోడ్డు ప్రమాదం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని అటు పిమ్మట పట్టాభిరామ్ కారు డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టాభి త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో త్వరగా ప్రజా క్షేత్రం లోకి మళ్ళీ రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటమనేని వెంకటేశ్వరావు, బోబోలు లక్ష్మణరావు, కొరకొప్పు ప్రసాద్, మేకల కృష్ణ, నందిగామ ప్రసాద్, షేక్ కమ్లి, ఉబ్బన వెంకటరత్నం, కిరణ్ కుమార్, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, దార్ల నరసింహ రావు, శంకర్ రావు, కళ్యాణ్, కిషోర్, మోర్యచంద్ర, ఖమ్మంపాటి రమేష్, సయ్యద్ రావూఫ్, మోర్తాల పిచ్చిరెడ్డి, శ్రీరంగం నాగిరెడ్డి, రామిరెడ్డి, శిరసాని రాజు, శ్రీకాంత్, చారి, రాచమల్ల నాగేశ్వరరావు, చారుగుండ్ల సందీప్, దొడ్డపునేని రవి, పురుషోత్తం, కె పావనం, హనుమంత్ రావు, ఇర్ఫాన్, పట్టాభిరామ్ ప్రధాన అనుచరులు నలజాల హరీష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కమిటి అధ్యడుగా అబ్దుల్ సత్తార్ ఎన్నిక

**నేలకొండపల్లి, మే 16 ప్రభాతవార్తః**

నేలకొండపల్లి రాజ్యాంగ పరిరక్షణ కమిటి అధ్యక్షుడుగా అబ్దుల్ సత్తార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శుక్రవారం నేలకొండపల్లి లోని జామ మసీద్ నందు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో స్దానిక రాజ్యాంగ పరిరక్షణ కమిటిని ఎన్నిక చేసారు. ఈ కమిటి ఉపాధ్యక్షులుగా రహీం, కార్యదర్శిగా రసూల్, సహయ కార్యదర్శిగా షేక్.సలాం, కోశాధికారిగా షేక్.ఖలీద్, గౌరవ సలహదారులుగా షేక్.ఖాదర్‌బాబా, కార్యవర్గ సభ్యులుగా షేక్.రఫీ, సోందుమియా, నవపాషా, నాగుల్‌పాషా, మయూమ్, ఇమామ్ హుస్సేని, అన్వర్, మదార్‌బాబు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాధిక్‌అలీ, మండల కమిటి అధ్యక్షుడు సుభాన్‌మియ, నియోజకవర్గం అధ్యక్షుడు నజీర్, మజీద్ కమిటి అధ్యక్షుడు



మహబూబ్‌వలి షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి కొయ్యలను తగులబెట్టవద్దు

## - జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**కూసుమంచి, మే 16 (ప్రభాతవార్త) :**

రైతులు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని జుజ్జుల్ రావుపేట గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. పంట అవశేషాలు ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం జరుగుతుందని, అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్, 199 కిలోల బూడిద, 2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందని, తద్వారా మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడం ద్వారా కలిగే నష్టాలు గురించి రైతులకు వివరించారు. పంట అవశేషాలను కాల్చ కుండ పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్ధాలను నేలలో కలియదున్ని వరిగడ్డిని తొందరగా అనగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ పాస్పేట్ లేదా సూక్ష్మజీవుల



నుండి తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంట వేసుకోవడం, కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని సూచించారు. పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి. తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లాలని, దీంతో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చని, పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో పాటు వివిధ పరిశ్రమలకు ముడి సరుకుగా వాడుతూ సద్వినియోగం చేయడం ద్వారా ఇటు భూసారం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి, ఎరువులు మోతాదును తగ్గించుకొని, ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, నవీన్, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## - జీళ్ళచెరువు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట

**కూసుమంచి, మే 16 (ప్రభాతవార్త) :**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని జీళ్ళచెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో కలిసి మందుల బజార్, వడ్రంగి బజార్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, ఉచితంగా చదువులను అందిస్తున్నామని, నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు



ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. పూర్వ విద్యార్థి పెండ్ర అంజయ్య మాట్లాడుతూ జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలలో విద్యార్థులసంఖ్య తగ్గిపోతుందని, మన ఊరి కోసం, మన పిల్లల చదువుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. తద్వారా పాఠశాలను రద్దు చేసే అవకాశం ఉందన్నారు. మన పాఠశాలను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత జీళ్ళచెరువు గ్రామస్తులకు ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు ఐతగాని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు చంద్రశేఖరరావు, పద్మజ, నీరజ, నందమూరి నరసింహరావు, అరుణ, సన్నీ, వెంకన్న, రమేష్, నగేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకంలో ప్రమాణాలు పాటించాలి

## - సీనియర్ సైటింస్ట్ డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్

**కూసుమంచి, మే 16 (ప్రభాతవార్త) :**



మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి : యాజమాన్య పద్ధతుల్లు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, హనుమకొండ, కామారెడ్డి, కొమరం భీమ్, నాగర్ కర్నూల్, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సిరిసిల్ల (10 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..సిఫా పోర్టబుల్ హేచరీ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. సీఫా పోర్టబుల్ హేచరీలో చేప పిల్లల తయారీ కోసం ఎలాంటి మెలకువలు తీసుకోవాలి, ఎలాంటి హార్మోన్ ఇంజక్షన్స్ ఎంత మోతాదులో ఇవ్వాలో, మార్కెట్లో ఎలాంటి హార్మోన్స్ అందుబాటులో ఉన్నాయో తెలుపుతూ మగ, ఆడ తెల్ల చేపలకు మత్స్యకారుల స్వహస్తాలతో హార్మోన్ ఇంజక్షన్స్ ఇప్పించారు. ఖమ్మం జిల్లాలోని మంగళగూడెంలో క్షేత్రస్థాయిలో ఉన్న రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్ (రాస్) యూనిట్ ను, జుజ్జులరావుపేట లో గల నగేష్ సమీకృత చేపల పెంపకమును, పాలేరులో గల బద్రి ఐస్ ప్లాంట్, పాలేరు జలాశయములో గల పంజరాలలో చేపల పెంపక యూనిట్ ను తెలంగాణ మత్స్యకారులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో క్షేత్రస్థాయిలో చేపల మేత తయారీ, చేపల నెట్టు తయారీ, చేపలు పట్టుటకు వాడే వలల శుభ్రత, చేపలకు ఉప్పు చికిత్స, ప్లవకాల సేకరణ, గుర్తించుట, నీటి కీటకాల నిర్మూలన, బయో ఫ్లాక్ ఇనాక్యులం తయారీ, మెన్యూరింగ్, చెరువులో సున్నం చల్లుట, ఫెర్టిలైజేషన్, ఫార్మాలిడిహైడ్ చికిత్స, చేప పిల్లల కౌంటింగ్, ల్యాబ్ డిసీజ్ డయాగ్నోసిస్, సిఫా పోర్టబుల్ హేచరీల గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారులు సంక్షిప్తంగా నేర్చుకున్నారు. కార్యక్రమములో బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త, శిగా నాగరాజు, తాటికొండ భార్గవి (యంగ్ ప్రొఫెషనల్స్) పాలేరు మొదలగువారు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోళ్ళ జాప్యాన్ని నిరసిస్తూ రైతుల ధర్నా, ఆంధోళన

**నేలకొండపల్లి, మే 16 ప్రభాతవార్తః**



గత ఇరవై రోజులుగా ధాన్యం కొనుగోళ్ళు జరపకుండా తీవ్ర జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారుల వైఖరిని నిరసిస్తూ అనాసాగరం గ్రామంకు చెందిన రైతులు శుక్రవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిచిపోయే ప్రమాదం ఉండగా, అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోళ్ళు చేయడం లేదని, గన్నీ బ్యాగ్‌లు లేవని, రవాణా కోసం అవసరమైన లారీలు అందుబాటులో లేవని ఇష్టానుసారంగా కారణాలు చెబుతూ అధికారులు కాలం వెళ్ళబుచ్చుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని, లేకపోతే ఆంధోళన తీవ్రతరం చేస్తామని రైతులు తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లుకు వారు వినతిపత్రంను అందచేసారు. అనంతరం, స్దానిక రైతు వేదిక ముందు వారు ఆంధోళన నిర్వహించారు. ఈ ధర్నా, ఆంధోళన కార్యక్రమంలో అనాసాగరం గ్రామ రైతులు పాపినేని వెంకటనారాయణ, ఎడ్ల తిరుపారావు, గుడవర్తి వీరభద్రం, గడిపూడి వెంకటేశ్వర్లు, కోటి హనుమంతరావు, జోగుపర్తి గోవిందయ్య, నున్నా అనీల్, నోముల పుల్లయ్య, నున్నా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు పెద్ద వెంకన్న మృతి

## -పలువురు కల్లుగీత కార్మికులు, గౌడ సంఘం

## నాయకుల నివాళి

**నేలకొండపల్లి, మే 16 ప్రభాతవార్తః**



నేలకొండపల్లి కల్లుగీత కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసాని పెద్ద వెంకన్న (67) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతుడు కాసాని పెద్ద వెంకన్నకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే గౌడ సంఘం, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కాసాని నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, తాత హనుమంతరావు, కాసాని లింగయ్య, జెర్రిపోతుల అంజని, యడవల్లి సైదులు, మల్లారపు నర్సింహారావు, బోయినపల్లి శ్రీను, కాసాని సత్యనారాయణ, కాసాని శ్రీను, అనంత సత్యనారాయణ, హరి వెంకటేశ్వర్లు, యడవల్లి వీరస్వామి, తుమ్మా ధనమూర్తి, యడవల్లి హుస్సేన్, లక్ష్మయ్య, బొమ్మగాని పుల్లయ్య, కాసాని చంద్రరరావు, కాసాని సతీష్, మేకపోతుల సురేష్ తదితరులు మృతుడు కాసాని పెద్ద వెంకన్న భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపంను తెలిపారు.

# కర్తవ్యం మరిచిన ఖాకీ...

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలోనే "ఖాకీ నీడలో... పేకాట పాపారావులు", "ఉలిక్కిపడ్డ ఖాకీ" వంటి విశ్లేషణాత్మక నిఘా కథనాలతో జిల్లాలో కరప్షన్ ఖాకీల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఈ క్రమంలో అటు జిల్లా పోలీస్ బాస్, ఇటు నిఘా వర్గాలు ఆ శాఖలో జరుగుతున్న అవకతవకలపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించినట్టు వినికిడి. ఈ క్రమంలో ఇసుక, పేకాట, భూ సెటిల్మెంట్లకు ఆస్కారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో అసలేం జరుగుతుందో అని ఆరా తీసినట్టు సమాచారం. "ఖాకీ నీడలో... పేకాట పాపారావులు" కథనంతో ముందే హెచ్చరించిన ప్రభాత వార్త... పేకాట పాపారావులకి అండగా నిలుస్తున్న ఖాకీ ప్రభాతవార్త కథనాలపై అక్కసు వెళ్లగక్కింది. నిజాన్ని నిర్భయంగా రాసిన ప్రభాత వార్త ను నీ దగ్గర సాక్షాదారాలు ఏమైనా ఉన్నాయా అంటు పొగరుగా మాట్లాడింది. సుమోటో కేసులు పెడతా అని ఒకరు, నా స్టేషన్ పరిధిలో ఎటువంటి దందా జరగట్లేదని ఒకరు బెదిరింపులకు పాల్పడ్డారు. గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే... భుజాలు తుడిమినట్లు ఉన్న అధికారుల తీరు ఒక ఎత్తుగా నిలిచింది. ఈ క్రమంలో గురువారం అశ్వాపురం మండలం కుమ్మరిగూడెంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ కింద పేకాట ఆడుతున్న 10 మందిని గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశేషమేమంటే పట్టుబడిన వారిలో పోలీస్ కానిస్టేబుల్ పాయం. సత్యనారాయణ కూడా ఉన్నారు. కొందరు ఖాకీల తీరు ఆ శాఖకు మాయని మచ్చ... గడిచిన 36 రోజులలో జిల్లాలో పోలీస్ శాఖకు మాయని మచ్చగా మిగిలిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ఏప్రిల్ 10వ తేదీన సిఐ బి. రమేష్, కానిస్టేబుల్, సి. హెచ్. రామారావు లు ఫోన్ పే ద్వారా ప్రైవేట్ వ్యక్తి ద్వారా 20వేలు లంచం తీసుకున్న ఘటనలో ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన ఘటన జిల్లావ్యాప్తంగా ఆ శాఖలో పెద్ద కుదుపనే చెప్పాలి. ఈ ఘటన నుండి ఆ శాఖ తేరుకోకముందే మణుగూరు రక్షక భట నిలయ అధికారి (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) ఎస్. సతీష్ కుమార్ ఓ మీడియా ప్రతినిధి అడ్డం పెట్టుకొని లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఘటనతో పోలీస్ స్టేషన్ వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే ప్రజలు... ఆ శాఖలో అసలేం జరుగుతోందని బహిరంగంగానే ప్రజలు చర్చించుకోవడం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రోజుల వ్యవధి లోనే ఏసీబీ అధికారులకు చిక్కి ఆ శాఖ ప్రతిష్ట దిగజార్చిన ఆ ఖాకీల తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి జిల్లాలో కొందరు అధికారులు వీడ్కోలు పలికి చాలా కాలమైందనే ఘటనకు పై మూడు ఘటనలే నిదర్శనాలు. నాలుగో సింహం అక్రమాలకు కొమ్ముకాస్తున్న పోలీస్ అధికారి ఎవరు...? పేకాట పాపారావులతో మరో ఖాకీ మిలాకత్ అయిగోడ మీద పిల్లిలా ఏం జరుగుతుందో చూస్తుందని సమాచారం... కర్తవ్యం మరచి.. జూదగాళ్లతో చట్టాపట్టాలుగా అంటకాగిన నాలుగో సింహం అక్రమాలకు కొమ్ముకాస్తున్న పోలీస్ ఎవరో జిల్లా పోలీస్ బాస్ దృష్టి సారిస్తే మరిన్ని నిజాలు బయటికి వచ్చే ఆస్కారం ఉంది. గాడి తప్పుతున్న పోలీస్ వ్యవస్థపై ప్రజలలో నమ్మకం సన్నగిల్లుతున్న క్రమంలో జిల్లా పోలీస్ బాస్ అక్రమాలకు పాల్పడుతున్న ఖాకీల పై లాఠీ ఝులించకపోతే జిల్లాలో మరిన్ని అక్రమాలకు అంకురార్పణ జరిగే అవకాశం ఉందని ప్రజలలో చర్చ జరుగుతోంది. నిఘా వర్గాల సమాచారం పై పోలీస్ అధికారులు దృష్టి సారించలేదా... అనే ప్రశ్నలు కూడా ప్రజలు లేవనెత్తుతున్నారు. జిల్లా పోలీస్ బాస్ దిద్దుబాటు చర్యలు చేపట్టేనా...? చీమ చిటుక్కుమన్న పసిగట్టే నిఘా వ్యవస్థ పోలీస్ శాఖ సొంతం... నిత్యం సామాజిక మాధ్యమాలతో పాటు, ప్రజలతో మమేకమై సమాచారం సేకరించడంలో వేగవతమైన వేగుల సేవలుమరో ఎత్తు.. శాఖలోని కొందరు తీరుపై బహిరంగంగానే వినబడుతున్న ఆరోపణలపై నిఘా వర్గాలు సేకరించిన సమాచారంకి ఓ ఉన్నతాధికారి అడ్డు తగులుతున్నట్లు వినికిడి. పోలీస్ శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రులు ఆరా..? ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక భాగమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖలో అవినీతి, అక్రమాలకు, జూదాలకు వత్తాసు పలికి అభాసు పాలవుతున్న కొందరు ఖాకీల తీరుపై ఉమ్మడి జిల్లాకు సారథ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు అసహనంగా ఉన్నట్లు వినికిడి. నీతికి, నిజాయితీకి, నిబద్ధతకు కట్టుబడి, శాంతి భద్రతలు పర్యవేక్షి స్తూ విధులు నిర్వహించాల్సి న ఈ శాఖలో కొందరు అవినీతికి పాల్పడి, నిజాయితీగా పనిచేస్తున్న అధికారులకు చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్న తీరుపై దిద్దుబాటు చర్యలు చేపట్టి, అక్రమాలతో అంటకాగుతున్న వారిపై క్రమశిక్షణరాహిత్య చర్యలు చేపట్టి పోలీస్ శాఖ ప్రతిష్ట మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. ప్రజలలో నమ్మకం సన్నగిల్లుతున్న ఈ శాఖ ప్రతిష్ట మెరుగుకి జిల్లా పోలీస్ బాస్ దిద్దుబాటు చర్యలు చేపట్టేనా... లేదా...? వేచి చూడాల్సిందే...

# మత్స్య శాఖలో అవినీతి "చేపలు"

(మొదటి పేజీ తరువాయి..)

సహాయాన్ని మత్స్యశాఖ ఉపాధి అవకాశాలను సొసైటీలకు అప్పగించనుంది. కానీ ఈ శాఖలో పనిచేస్తున్న ఓ ఉన్నతాధికారి తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ కార్యాలయంలోనే వసూళ్ల పర్వానికి తెగపడడం అంతిటితో ఆగకుండా సొసైటీ సభ్యుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూళ్లకు పాల్పడడం సొసైటీలో తీవ్ర చర్చ జరుగుతుంది. ఏ గ్రామంలో చూసిన మత్స్యశాఖ అధికారుల వసూళ్లపర్వంపైనే ఇప్పుడు ప్రధానంగా చర్చ జరుగుతుంది. కొన్ని సొసైటిల సభ్యులు బహిరంగంగా రోడ్డు ఎక్కి అవినీతిపై ఎండగడుతుంటే మరికొందరు సభ్యత్వాల కోసం ఎంత డబ్బు అయినా చెల్లించేందుకు మృత్యశాఖ కార్యాలయం చుట్టు చెక్కర్లు కొడుతున్నారు. ఈ సారి ఎలాగైనా చేపల చెరువులను దక్కించుకోవాలనే పంతంతో రెండు వర్గాల మధ్య పొడచూపిన విభేదాలను అధికారులు క్యాష్‌గా మలుచుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు పలు ధపాలుగా ఫిర్యాదులు అందాయి. మృత్స్యశాఖ కమీషనర్‌కు సైతం ఫిర్యాదులు చేయడం చూస్తుంటే ఆ శాఖ అధికారుల అవినీతి భాగోతం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ఎన్నడు లేని విధంగా మృత్స్యశాఖలో "శివా"లు ఎత్తుతున్నాయి. "ప్రసాదం"లా సభ్యుల సొమ్మును మింగేస్తున్నారు. చేపలు చెరువులో ఆహారం కోసం క్రిమికీటకాలను మింగేసినట్లు కొందరు అధికారులు సొసైటి సభ్యుల నుంచి అక్రమంగా వసూలు చేసిన సొమ్మును గుట్టు చప్పుడుగా మింగేయడం ఆ శాఖ అవినీతి భాగోతాన్ని బట్టబయలు చేసినట్లు అయింది. జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు ఎక్కడ చూసిన సొసైటీల మధ్య విభేదాలు ఒకరి తెలియకుండా మరికొరకి అధ్యక్ష, కార్యదర్శి, ఇతర ముఖ్యమైన పోస్టులను అప్పగించడం చిన్నపాటి లోటుపాట్లను బూతద్దంలో చూపి కమిటీ సభ్యుల మధ్య విభేదాలను సృష్టించి వాటికి అనుకూలంగా కొందరు సభ్యుల చేత తీర్మానాలు ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన సభ్యుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడడం అవి ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తూ ఉండటం తీవ్ర చర్చకు దారి తీస్తుంది. ఖమ్మం కేంద్రంగా మృత్యశాఖలో జరుగుతున్న అవినీతి లీలలపై ఇప్పటికే కొందరు సభ్యులు గ్రీవెన్స్ లోనూ వ్యక్తిగతంగాను ఫిర్యాదులు సమర్పించడం గమనార్హం. మృత్యశాఖ అధికారులకు ఎంత మొత్తంలో డబ్బులు చెల్లించారో ఆయా గ్రామాల్లోని కమిటి సభ్యులు చర్చించుకోవడం అవి మీడియాకు ఎక్కడం వంటి పరిణామాలు ఆ శాఖను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఖమ్మం మృత్యశాఖలో ఓ అధికారి వ్యవహరిస్తున్న తీరు ఇతర శాఖలను ఆశ్యర్యానికి గురిచేయడం కార్యాలయం కేంద్రంగాను అదే విధంగా గ్రామాల్లో విచారణకు వెళ్లిన సందర్భంలోనూ తమ చేతి వాటాన్ని ప్రదర్శించడం తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. జరుగుతున్న పరిణామాలపై ఈ అవినీతి చేపలకు వలవేసి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సొసైటీలు డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రాణం ఖరీదు రూ.2.5లక్షలు ?

**-విద్యుత్‌ఘాతానికి గురై యువకుడు మృతి**

**-ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజా,దళిత సంఘాలు**

**-నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడమే కారణం అంటూ మండిపాటు**

**-కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ప్రధాన కేంద్రంలో శుక్రవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ఎదురుగా గల ఓ ప్రముఖ వ్యాపారవేత్తకు చెందిన లాడ్జీ కొరకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్ మీద ప్రమాదవశాత్తు సోమిడి వంశీ (24) అనే యువకుడు పడి మృతిచెందిన ఘటన వెలుగు చూసింది. ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన వంశీ పట్టణంలోని జాగృతి హాస్పిటల్‌లో బ్లడ్ టెస్ట్‌లో ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్నాడు. సదరు లాడ్జీ పక్కనే నివాసం ఉంటున్న వంశీ ప్రతి రోజు మాదిరిగానే శుక్రవారం ల్యాబ్‌కు బయలు దేరగా మెట్లపై నుంచి కిందకు దిగుతున్న క్రమంలో విద్యుత్ వైర్ తగిలి ఒక్కసారిగా ప్రాణం కోల్పోయాడు. కాగా వెంటనే విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు, దళిత సంఘ నాయకులు, కుటుంబసభ్యులు వంశీ





మృతదేహంతో లాడ్జీ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. లాడ్జీని సీజ్ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. విద్యుత్ శాఖ ట్రాన్స్‌ఫార్మర్‌ను నేషనల్ హైవే రోడ్డుపై నిర్మించారని, అదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించి ట్రాన్స్‌ఫార్మర్‌ను బహిరంగంగా వదిలివేశారని మండిపడ్డారు. రూమ్ నుంచి వస్తున్న వంశీ మెట్ల దగ్గరగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తగలడం వల్లనే ఈ ఘటన జరిగిందని పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు అధికారులు ఏ నిబంధనలను అనుసరించి అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా లాడ్జీ యజమాని కూడా కోట్లు వెచ్చించి చట్టాలకు విరుద్ధంగా లాడ్జీ కట్టారని, ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు కానీ కనీసం ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కవచం లాంటివి వేయలేకపోయారని వాపోయారు. ఇది కేవలం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, లాడ్జీ యజమాని అహంకారం మూలంగానే జరిగిందని, జనాలు చస్తే చావని అన్నట్లుగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి బహిరంగంగా వదిలివేశారని ఆరో పించారు. దీనికి జవాబుగా డీఎంఎల్‌టీ చదు వుకున్న పేద విద్యార్థి బలయ్యాడని ఆవేదన వ్య క్తం చేశారు. ఇందుకు కారకులైన విద్యుత్ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలి, లాడ్జీ యజ మానిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

అసలు ఏజెన్సీ ఏరియాలో నిర్మాణ కార్యకలాపాలు తలపెట్టినప్పుడు అన్ని శాఖల తరుపున నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌వోసీ) ఇవాల్సి ఉంటుందని, కానీ కొందరు ఎన్‌వోసీను పొందకుండా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బిల్డింగ్‌లను నిర్మిస్తున్నారని, గతంలో ఈ విషయంపై సంబంధిత అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు విచారణ చేసి చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. ఆర్ అండ్ బీ రోడ్డు పక్కనే ఉన్న డ్రైన్‌ను మూసివేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినా అధికారులకు కనపడడం లేదా ప్రశ్నించారు. ఇటువంటి ఘటనలు భద్రాచలం ఎన్ని జరిగినా అధికారులు మాత్రం కళ్ళున్న కబోద్దులా వ్యవహరిస్తున్నారని, అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం జరిగితే ఉరుకులు పరుగులు పెడుతూ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. వెంటనే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు సంఘాల నాయకులు నిరసన ఉద్రిక్తతమవుతున్న తరుణంలో పట్టణ సీఐ నాగరాజు, ఎస్సై లు స్వప్న, రామకృష్ణలు జోక్యం చేసుకుని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వ్యవహరించారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు వంశీ తండ్రి మాణిక్యం ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై స్వప్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**-ప్రాణం ఖరీదు రూ.2.5లక్షలు ?**

వంశీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా కుటుంబసభ్యులతో సదరు లాడ్జీ యాజమాన్యంను తప్పించేందుకు లాడ్జీ తరుపున కొందరు వ్యక్తులు కేసు పెట్టుకుండా బేరాసారాలు కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. వంశీ తనంతట తాను తాను జారి పడినట్లుగా ఫిర్యాదు ఇవ్వమని ఒత్తిడి తెచ్చినట్లు, రూ.2.5లక్షలకు బేరం కుదిర్చినట్లు వినికిడి. భద్రాచలం పట్టణంలో నిబంధనలను విస్మరించి ప్రజల ప్రాణాలను బలిగొని డబ్బు కట్టలతో నోర్లు మూపించడం పరిపాటిగా మారిందని పలు ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిండు ప్రాణాలను బలికొన్న వ్యక్తులు డబ్బు కట్టలు విసిరేసి సులువుగా చట్టం నుంచి శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారని, ఏది ఏమైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపించి కారకులకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.